VISALANDHRA VIJAYAWADA Phone No. 376

ఆదివారం సంచికలో ....

* అఖిల భారత గ్రేడ్ యూనివర్శిటీ కాంగ్రెసు, ప్రపంచ గ్రేడ్ యూనివర్శిటీ సమస్యపై మేధావి సంకీర్ణాలు
* లోకోఘట్టి బ్లాంలో పత్రికా విలేకరులకు అవకాశాలు
* ఇల్యా ఎహ్రెంబర్గ్ వ్యాసం
* లాహోర్‌లో జరిగిన కామన్వెల్త్ మహాసభ సమీక్ష
* సోవియట్ వర్తక ప్రతినిధి వ్యాసాలు

ఇంకా ఇతర వ్యాసాలు ... గేయాలు ... ...

విశాలాంధ్ర

సంపుటి 3 ★ విజయవాడ: శనివారం; ఏప్రిల్ 24; 1954 ★ సంచిక 20

Registered No. 6097. 4 పేజీలు 6 అణాలు

ప్రాక్పశ్చిమ దేశాల మధ్య వర్తకం

జెనీవా, ఏప్రిల్ 22

యూరోపులోని కమ్యూనిస్టు, కమ్యూనిస్టేతర దేశాల వర్తకప్రతినిధులు గత సంవత్సరం ప్రాక్పశ్చిమ దేశాల మధ్య జరిగిన వర్తకాన్ని సమీక్షించి లోకోపం చేశారు.

స్వీడన్, బెల్జియం, నెదర్లాండ్స్, యూనైటెడ్ కింగ్‌డమ్ నుండి 140 మంది వర్తక ప్రతినిధులు పాల్గొన్న సంప్రతింపులు నాగింయిత్తిన్నారు. ఐ. రా. స. నియమించిన యూరోపు ఆర్థిక కమిషన్ తరపున ఈ సమావేశం జరుగుతోంది.

ఆంధ్ర దేశంలో 20 కిలోవాట్ల రేడియో ప్రసారక యంత్రం

నెలకొల్పబడగలదని ఢిల్లీలో అధికార వర్గాల ద్వారా వెల్లడి

కర్నూలులో స్టూడియో నిర్మాణానికి ఏర్పాటు

[విశాలాంధ్ర విలేఖరి]

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

ఆంధ్రదేశానికి కేంద్రంగా ఉండే ప్రదేశంలో 20 కిలోవాట్ల రేడియో ప్రసారక యంత్రం నెలకొల్పబడగలదని ఇక్కడ అధికారర్తిత్యా తెలియవస్తోంది.

కర్నూలులో ప్రత్యేకంగా మరొక రేడియో స్టేషన్ నెలకొల్పరనీ, అక్కడ ఒక స్టూడియోనుమాత్రం నిర్మిస్తారని తెలుస్తోంది. ఈ సమస్యపై మే మా సం ఆఖరులోగా ఒక నిర్ణయం తీసుకోబడుతుందట.

విజయవాడ రేడియో కేంద్రం యావదాంధ్రకు వినియోగపడేట్లు అభివృద్ధి చేయాలని కోరుతూ నేడుదయం సమాచార శాఖ మంత్రి డాక్టర్ కేస్కార్ వద్దకు వెళ్ళి ఆంధ్ర పార్లమెంటు సభ్యులు ఒక మెమొరాండంను సమర్పించారు.

శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారి ప్రకటన

విజయవాడ, ఏప్రిల్ 22

"కర్నూలులో వేరే ఒక రేడియో కేంద్రాన్ని స్థాపించాలనే సూచనను ప్రస్తుతానికి విరమించి, యావదాంధ్ర దేశానికి ఉపయుక్తంగా ఈ విధంగా విజయవాడలో 50 కిలోవాట్ల ప్రసారక యంత్రం నెలకొల్పేటట్లు కేంద్రాన్ని వత్తిడి చేయాలని" పార్లమెంటు సభ్యులు ఆంధ్ర ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షులు అయిన శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు ఆంధ్ర ప్రభుత్వానికి నేడు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రలో రేడియో ప్రసార అభివృద్ధికి ప్రథమ పంచవర్ష ప్రణాళికలో ఎట్టిస్థానం ఇవ్వబడలేదని, ఈ అన్యాయాన్ని సమాచారశాఖా మంత్రి శ్రీ బి. వి. కేస్కార్ తొలగించుటకు తగు చర్య తీసుకొని విజయవాడ రేడియో స్టేషనును వెంటనే అభివృద్ధిచేయాలని కూడా సూర్యనారాయణగారు కోరారు.

విజయవాడ రేడియోస్టేషను అభివృద్ధి చేయుటకు బదులు కర్నూలులో వేరే రేడియో స్టేషను నెలకొల్పాలనే సూచన, ఆంధ్రరాజధాని - హైకోర్టు మొ॥ విషయాల్లో అవలంబించబడిన ప్రాంతీయ దృక్పథాలను అనుసరించుటే తప్ప వేరుకాదని, అవసరమైతే కర్నూలులో ప్రసారక స్టూడియో ఒకటి నెలకొల్పుటం సముచితమని ఈ సందర్భంలో శ్రీ సూర్యనారాయణగారు తెలిపారు.

యువజన కాంగ్రెసు తీర్మానం

తూర్పు కృష్ణాజిల్లా యువజన కాంగ్రెసుసభ గుడివాడలో 19వ తేదీన జరిగిన సందర్భంలో విజయవాడ రేడియో స్టేషనులో 50 కిలోవాట్ల ట్రాన్స్‌మిటరును నెలకొల్పాలని తీర్మానించింది. కర్నూలులో స్థాపించే రేడియో కేంద్రాన్ని విజయవాడ స్టేషనుకు అనుబంధ శాఖగా వుంచాలని తీర్మానంలో పేర్కొనబడింది.

కాన్పూరులో 144 సెక్షన్ ఉల్లంఘించి ఊరేగింపులు జరిపిన కార్మికులపై గురువారంనాడు నాలుగుసార్లు పోలీసులు లాఠీఛార్జి చేశారు.

వచ్చే కాంగ్రెస్ మహాసభను మధురలో జరుపడానికి నిర్ణయించవచ్చునని తెలుస్తున్నది.

పాశ్చాత్య అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల చర్చలు

జెనీవా సభ విషయమై

పారిస్, ఏప్రిల్ 22

జెనీవా సభపై తమ ధోరణి ఎలా ఉండాలో నిర్ణయించుకొనేందుకై నేడు మూడు అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులు రెండు గంటలు రహస్య సంప్రతింపులు సాగించారు.

బ్రిటిషు విదేశాంగ మంత్రి ఈడెన్ అమెరికా విదేశాంగ మంత్రి డల్లస్, ఫ్రెంచి విదేశాంగమంత్రి జార్జి బిదాలు సోమవారం జరగనున్న జెనీవా సభను గురించి చర్చించారు. శనివారం కూడా మరొకసారి వీరు సమావేశం అవుతారు.

కొరియా సమస్యను మొదట తేల్చాలని అమెరికా పట్టుబట్టగలదని, అందుచే ఇండోచైనా సమస్యను వెనక్కు నెట్టే ప్రయత్నం జరగగలదని తెలుస్తుంది. ఇండోచైనా సమస్యపై ఏయే దేశాలను ఆహ్వానించాలో కూడా వీరు నిశ్చయించవలసి యుంటుంది.

ఆంధ్రలో అటవీ సంపద సక్రమ వినియోగం

ప్రత్యేకాధికారి నియామకానికి ప్రభుత్వం యోచిస్తున్నదని తిమ్మారెడ్డిగారి ప్రకటన

కర్నూలు, ఏప్రిల్ 23

రాష్ట్రంలో అటవీ సంపదను వినియోగంలోకి తేవడానికి ఆంధ్ర ప్రభుత్వం ప్రత్యేకాధికారిని నియమించాలోచిస్తున్నదని ఆంధ్ర వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు నిన్న రాత్రి పత్రికలవారికి తెలియజేశారు.

ప్రస్తుతం అటవీ ప్రాంతాలలో నూటికి 23 వంతుల భాగం మాత్రమే వినియోగపడుతున్నదని, ఇందువల్ల 40 లక్షల రూపాయల ఆదాయం వస్తున్నదని తిమ్మారెడ్డిగారు తెలియజేశారు. మొత్తం అటవీ సంపదను సక్రమంగా ఉపయోగిస్తే, ఆదాయం కోటి రూపాయలకు పెరుగుతుందన్నారు. దక్షిణదేశంమీద ఆంధ్రలో మేలురకమైన వెదురులు దొరుకుతాయన్నారు. వీటి ఉపయోగాన్ని పరిశీలించేందుకు ఆంధ్ర ప్రభుత్వ సీనియర్ ఆఫీసరును జపానుకు పంపుతామని చెప్పారు. ఈ సందర్భంలో ఈవరకే ఇద్దరు ఆఫీసర్లు డెహ్రాడూన్ పంపబడినట్లు చెప్పారు.

ఆంధ్రదేశంలో మూలికలు విరివిగా దొరుకుతాయని వీటిని మందులు చేయడానికిగాని, ఎగుమతికిగాని ఉపయోగించవచ్చునని మంత్రి తెలిపారు. అడవులలో ఎక్కువగా పెరుచుగున్న పశువులమేత వృథా అవుతున్నదని, అడవులలో ఉత్పత్తి అయ్యే ధాన్యాన్ని ఎండబెట్టి కరువు ప్రాంతాలకు పంపవచ్చునని చెప్పారు.

అడవులనుంచి, ఏజన్సీ ప్రాంతాల నుండి కలపను రవాణా చేయడానికి ఏనుగులు కొనాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తిమ్మారెడ్డిగారు తెలియజేశారు. వీటన్నిటికీ, కేంద్ర ప్రభుత్వ అనుమతికోసం ఎదురు చూస్తున్నామన్నారు. నల్లమల అడవులలో చెంచులను, ఏజన్సీ ప్రాంతాలలో కోయలను అటవీ సంపద వినియోగానికి ఉపయోగించుకోవచ్చునని తిమ్మారెడ్డిగారు చెప్పారు. ఏజన్సీ ప్రాంతాలలో లోహాలనుకూడా వెలికి తీయవచ్చునన్నారు.

గుంటూరు మున్సిపల్ కార్మికతగాదా

ప్రభుత్వం సానుభూతితో పుందని మంత్రి ప్రకటన

కర్నూలు, ఏప్రిల్ 23

గుంటూరు మునిసిపల్ కార్మికుల తగాదాను ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తున్నదని, వారిపట్ల ప్రభుత్వం కఠినంగా వుందన్న ఆరోపణలను తాను అంగీకరించజాలనని స్థానిక శాఖామంత్రి తిమ్మారెడ్డిగారు నేడు విలేఖరులకు చెప్పారు. మున్సిపల్ కార్మికుల రక్షణ బాధ్యత ప్రభుత్వానిదేగాని, రాజకీయ పార్టీలది కాదన్నారు. గజిటెడ్ ఉద్యోగుల పట్ల, మునిసిపల్ కార్మికుల పట్ల, ప్రభుత్వం ఒకే విధంగా శ్రద్ధవహిస్తుందన్నారు.

మున్సిపల్ కార్మికులపట్ల సానుభూతి అవసరమైనా, క్రమశిక్షణకూడా అవసరమని, స్థానికసంస్థల ఆర్థిక పరిస్థితి చక్కబడినపుడే, కార్మికులస్థితి చక్కబడుతుందని తిమ్మారెడ్డిగారన్నారు. కార్మికులు రాజకీయ పార్టీల ప్రచారానికి తలవొగ్గక, ప్రభుత్వంపైనే ఆధారపడాలన్నారు. (వి. వి.)

రవాణా సౌకర్యాలులేని మారుమూల ప్రాంతాలకు టపాలు చేరవేయడానికి ప్రభుత్వం హెలికాప్టర్లను ఉపయోగించవచ్చునని పోస్టల్ శాఖ డైరెక్టర్ జనరల్ తెలిపారు.

కరాచీలో ఉర్దూ దురభిమానుల హర్తాల్

బెంగాలీని రాజభాషగా గుర్తించి నందుకు నిరసన

కరాచీ, ఏప్రిల్ 22

పాకిస్తాన్ రాజ్యభాషగా ఉర్దూతోబాటు బెంగాలీని గుర్తించడానికి, కేంద్ర ముస్లింలీగ్ అసెంబ్లీపార్టీ నిర్ణయించినందుకు అసమ్మతిగా ఉర్దూ అనుకూలవాదులు కరాచీలో నేడు హర్తాల్ చేయించారు. దుకాణాలను మూసివేయవలసిందని వీరు చేసిన విజ్ఞప్తి ననుసరించి కొన్ని వర్తక కేంద్రాలలో దుకాణాలను మూసివేశారు.

పోలీసులు లారీలలో గస్తీ తిరుగుతున్నారు,

కరాచీ యూనివర్సిటీకి పరీక్షలు జరుగుతున్నా విద్యార్థులు పరీక్షలకు కూచోకుండాలేచి వచ్చారు. ఉర్దూ అనుకూల ప్రదర్శకులు విద్యార్థులను పరీక్షలకు హాజరు కావద్దని అంటికు ముందు విజ్ఞప్తి చేశారు.

కొన్ని సందర్భాలలో తమకు పరీక్ష పత్రాలీయకుండానే శాంతియుతంగా బయటికి వెళ్ళిపొమ్మని పరీక్షాధికారులు సలహా ఇచ్చారని విద్యార్థులు చెబుతున్నారు. మరికొన్ని చోట్ల విద్యార్థులు ప్రశ్న పత్రాలను చింపిపారవేసి బయటకు వెళ్ళిపోయారు

ప్రదర్శకుల సంఖ్య పెరిగినకొద్దీ దుకాణాలను హడావిడిగా మూయసాగారు.

కొన్నిచోట్ల సైకిల్‌రిక్షా వాలాలను ప్రదర్శకులు కొట్టారు. ప్రయాణీకులను మోస్తున్నారని, హర్తాల్‌లో పాల్గొనలేదనీ వారిలా చేశారట.

పత్రికా విలేఖరులు రక్షణకోసం గబుగబా తమ కారుపైన "పత్రికా విలేఖరులు" అని వ్రాసుకొన్నారు.

నేటి సాయంత్రం రాజ్యాంగ నిర్ణయ సభ సమావేశం అయినపుడు ఆదటికి ఈ ప్రదర్శకులు ఊరేగింపుతో వెళ్ళారు. కొందరు స్త్రీలుకూడా అందులో వున్నారు.

కేంద్ర ముస్లింలీగ్ అసెంబ్లీపార్టీ కూడా నేడే సమావేశం కానున్నది.

ఉర్దూ అనుకూల కరాచీ దినపత్రికలు గత మూడు రోజులుగా పత్రికా చుట్టూ వల్లటి గీతతో ప్రచురించబడుతున్నాయి. ఉర్దూకు అనుకూలంగానూ, బెంగాలీకి వ్యతిరేకంగానూ ఇవి సంపాదకీయాలు వ్రాశాయి.

భాషా సమస్యను ప్రస్తుత మంత్రివర్గం పరిష్కరించలేకపోతే అందుకు తగినకొత్తమంత్రులు రావడంఅవసరమని కొన్ని పత్రికలు వ్రాశాయి.

ఇండియా విభజన నాటినుండి భాషా సమస్య ప్రముఖంగానే వుంటూ వచ్చింది. మహమ్మదాలీ జిన్నా, లియాకత్ అలీఖాన్‌లు ఉర్దూ ఒక్కటే రాజభాషగా వుండాలని అంటూ వచ్చారు. కాని రెండేళ్ళక్రితం తూర్పు బెంగాల్‌లో బెంగాలీని రాజభాషగా గుర్తించాలని ఉద్యమం ప్రబలింది. ఢాకాలో అపుడు పోలీసులు కాల్పులు కూడా సాగించారు. ఈ సమస్యపై కేంద్ర మంత్రివర్గంలో చీలికలు రావచ్చునని తెలుస్తుంది.

పన్నుల విచారణ సంఘ నివేదిక

సంవత్సరాంతానికి ప్రభుత్వానికి సమర్పణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

పన్నుల విచారణ సంఘం నివేదిక ఈ సంవత్సరాంతానికి ప్రభుత్వానికి అందుతుందని, వచ్చే బడ్జెటు సమావేశంలోగా ఆ నివేదికపై చర్య తీసుకోవచ్చునని ఆర్థికమంత్రి దేశముఖ్ నేడు ప్రజాసభలో తెలియజేశారు.

దక్షిణ ఇండియా జర్నలిస్టుల ఫెడరేషన్ 16 వ వార్షిక సమావేశం ఏప్రిల్ 24న మద్రాసులో జరుగుతుంది.

అణు ఆయుధాల ఉత్పత్తి నిషేధం

ప్రకటించాలని ప్రపంచ శాంతివాదుల సభ విజ్ఞప్తి

టోకియో, ఏప్రిల్ 22

ప్రపంచ అహింసావాదుల ద్వితీయ మహాసభ అయిదు అంశాల "శాంతి ప్రకటన" ఒకదానిని ఆమోదించింది.

పూర్తి నిరాయుధీకరణకు మొదటి మెట్టుగా అణు ఆయుధాల ఉత్పత్తిని ప్రభుత్వాలన్నీ నిషేధించాలని ఈ సభ కోరింది. వివిధదేశాల మధ్య ఘర్షణకు దారితీసే రాజకీయ సామాజిక ఆర్థిక కారణాలను తొలగించి ప్రపంచవ్యాపిత సహకారం సంపాదించాలని కూడా విజ్ఞప్తిచేసింది.

యుద్ధాలలో పాల్గొనడానికి ప్రజలు నిరాకరించడంవల్లనే దేశాలు బాగుపడుతాయని ఈ సభ తెలియజేసింది.

యుద్ధప్రతికూల ఉద్యమాన్ని ప్రపంచమంతటా నిర్మించాలని కూడా ఈసభ తీర్మానించింది.

భారత ఆరోగ్యమంత్రిణి రాజకుమారి అమృతకౌర్ ఈ సభకొక సందేశాన్ని పంపింది.

అణు ధార్మిక శక్తికి అద్భుత చికిత్స

విపరీత మద్యపానమట

టోకియో, ఏప్రిల్ 22

1945 లో హిరోషిమాలో అటంబాంబులు ప్రయోగించినపుడు అణు ధార్మిక గురియైన ముగ్గురు విపరీతంగా త్రాగిన ఫలితంగా, అణుధార్మిక శక్తి బారినుండి రక్షింపబడ్డారని ఒక జపాన్ డాక్టర్ నేడు వెల్లడి చేశారు. తర్వాత తాను కొన్ని ప్రయోగాలను చేశానని, అణు ధార్మిక శక్తికి త్రాగుడునుంచి మంచిదని తోస్తున్నదనీ ఇతడన్నాడు.

అణుబాంబు ప్రయోగాలు జరిగిన బికినీ దీవులవద్దకు, చేపలు వగైరాపై అణుధార్మికశక్తి ప్రభావం కల్గిందో లేదో విచారించేందుకు ఒకశాస్త్రజ్ఞులసంఘం వెళ్ళిన్నదనిజపానుమత్స్య వర్తకసంఘం ప్రకటించింది. ఇందులో 19 మంది శాస్త్రజ్ఞులు, ఆర్గురు పత్రికా రచయితలు ఇద్దరు డాక్టర్లు వుంటారు.

బెల్జియంలో కొత్త మంత్రివర్గం

బ్రస్సెల్స్, ఏప్రిల్ 22

మాజీ సోషలిస్టు ప్రధాని మైకేల్ వాన్ ఏకర్ సోషలిస్టు, లిబరల్ మిశ్రమ మంత్రివర్గాన్ని నేడు ఏర్పరచాడు. ఇదివరలో అధికారంలోవున్న కాథలిక్ ప్రభుత్వం 11 దినాలక్రితం ఓడిపోయింది. మాజీసోషలిస్టు ప్రధాని హెనీస్వాక్, నూతన మంత్రివర్గంలో విదేశాంగ మంత్రిగా వుంటాడు.

ప్రజాసభనుండి కమ్యూనిస్టుల వాకౌట్

శ్రీ కె. కె. బాసును డిప్యూటీస్పీకర్ సభను విడిచి పొమ్మన్నందుకు నిరసనగా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

సభావ్యవహారాలకు సంబంధించిన ఒక ఘర్షణ సందర్భంలో శ్రీ కె. కె. బాసును సభనుండి బయటకు వెళ్ళిపొమ్మని డిప్యూటీ స్పీకర్ ఇచ్చిన రూలింగ్‌కు నిరసనగా నేడు కమ్యూనిస్టుసభ్యులు ప్రజాసభనుండి వాకౌట్ చేశారు.

వ్యభిచార నిర్మూలనకు శ్రీమతి మణిబెన్ పటేల్ నేడు ప్రతిపాదించిన అధికార బిల్లు సందర్భంలో అసలీ ఘర్షణ ప్రారంభమైంది.

బిల్లును ఉపసంహరించుకొనవలసిందిగా దేశ వ్యవహారాల మంత్రి డాక్టర్ కట్టూ శ్రీమతి మణిబెన్ పటేల్‌కు విజ్ఞప్తి చేస్తూ వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రభుత్వమే ఈ విషయమై ఒక సమగ్రమైన బిల్లును తీసుకొని రాగలదని తెలియజేశారు.

మంత్రిగారు హామీ ఖచ్చితమైన పైనపక్షంలో తాను బిల్లును ఉపసంహరించుకోగలనని శ్రీమతి మణిబెన్ పటేల్ తెలిపారు.

ఇంతలో డిప్యూటీ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఆమెకు ఒక సూచన చేశారు. బిల్లును ఉపసంహరించుకొనడానికి బదులు, బిల్లుపై చర్చ వాయిదా వేయడానికి ఆమె అంగీకరించ వచ్చునని, అలాంటి బిల్లును ఆ తరువాత ప్రభుత్వం అన్న మాట ప్రకారం ప్రవేశపెట్టకపోయిన పక్షంలో అప్పుడాబిల్లుపై చర్చను కోరవచ్చునని తెలిపారు.

[వార్త అసంపూర్తి].

ప్రతిపాదన ఆలోచనలో ఉన్నదని నేను రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ అలగేశన్ పార్లమెంటులో తెలియజేశారు. వారానికి రెండు సార్లు జనతా ఎక్స్‌ప్రెస్ నడుస్తుంది. ఈ ఆదనపు పెట్టెలు ఇటార్సీలో ఢిల్లీకి వెళ్ళే రైలుకు కలుపుతారు. మరో ప్రశ్నకు అలగేశన్ సమాధానం చెబుతూ గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో మూడో తరగతి పెట్టెలలో వొత్తిడి ఎక్కువగా ఉంటున్నదనీ ఆమోదించుతూ వాటి సంఖ్యను హెచ్చించడానికి ప్రయత్నం జరుగుతున్నదన్నారు.

ఢిల్లీ ప్రయాణీకులకు సౌకర్యాలు

సరాసరి ప్రయాణానికి జనతా ఎక్స్‌ప్రెస్‌లో అవకాశాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

మద్రాసునుండి ఇటార్సీ వరకు వెళ్ళే జనతా రైళ్ళకు సరాసరి ఢిల్లీ వెళ్ళే ప్రయాణీకులకు అనుకూలంగా అదనంగా కొన్ని పెట్టెలను తగిలించే ప్రతిపాదన ఆలోచనలో ఉన్నదని నేడు రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ అలగేశన్ పార్లమెంటులో తెలియజేశారు. వారానికి రెండు సార్లు జనతా ఎక్స్‌ప్రెస్ నడుస్తుంది. ఈ అదనపు పెట్టెలు ఇటార్సీలో ఢిల్లీకి వెళ్ళే రైలుకు కలుపుతారు. మరో ప్రశ్నకు అలగేశన్ సమాధానం చెబుతూ గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో మూడో తరగతి పెట్టెలలో వొత్తిడి ఎక్కువగా ఉంటున్నదనీ ఆమోదించుతూ వాటి సంఖ్యను హెచ్చించడానికి ప్రయత్నం జరుగుతున్నదన్నారు.

హైడ్రోజన్ బాంబు నిర్మాణంపట్ల బ్రిటిష్ లిబరల్ పార్టీ సమర్థన

బాక్టన్, ఏప్రిల్ 22

ఆంక్షోభన కర్గంచే హైడ్రోజన్ బాంబు నిర్మాణంవల్ల నూతన ఆశాంకలు గోచరించవచ్చునని బ్రిటిష్ లిబరల్ పార్టీ నాయకుడు గ్రాహమ్ వైట్ నేడు 900 మంది ప్రతినిధుల సభలో అన్నాడు.

హైడ్రోజన్‌బాంబును ఉపయోగించకుండా చూడటంతప్ప, దానినుండి రక్షణ మరేదీలేదని ఇతడన్నాడు.

యూరోప్ రక్షణ కూటమికి బ్రిటన్ మద్దతు తెలియజేస్తూ ఈడెన్ చేసిన ప్రకటనను ఇతడు బలపరచాడు.

బ్రిటిష్ కామన్సు సభలోని 625 మంది సభ్యులలోను లిబరల్సుకు ఆరు స్థానాలు మాత్రమే వున్నాయి.

1954 ఏప్రిల్ 24 శనివారం
జయ సంవత్సర
చైత్ర - బహుళ
షష్ఠి సా. 5-54
పూర్వాషాఢ రా. 12-58

విశాలాంధ్ర

24-4-54 శనివారం

ఆసియా దినోత్సవం

ఆసియా దేశాలపై సామ్రాజ్యవాదులఆధిపత్యాన్ని, యుద్ధ సన్నాహాలను నిరసిస్తూ ఏప్రిల్ 25 వ తేదీని ఆసియా దినోత్సవం జరపవలసిందని అఖిల భారత శాంతి సమితి విజ్ఞప్తి చేసింది.

ఆసియాలో సుస్థిర శాంతిని, స్వాతంత్ర్యాన్ని కోరే వారందరూ యీ విజ్ఞప్తిని ఆహ్వానిస్తారు.

50 కోట్ల చైనా ప్రజలు సామ్రాజ్యవాదుల పెత్తనాన్ని నిర్మూలించి నూతన ప్రజాస్వామ్యప్రభుత్వాన్ని నెలకొల్పుకున్నారు. కొరియా ప్రజలు రెండు సంవత్సరాల మారణహోమానికిగురైనప్పటికీ, అమెరికన్ తొత్తు సింగ్మన్ రీ ఆధిపత్యానికి వారు సమ్మతించలేదు. ఇండోచైనా ప్రజలు ఫ్రెంచి సేనలకూ వాటిని బలపరిచే అమెరికన్ పాలకులకూ వ్యతిరేకంగా స్వాతంత్ర్య సమరం సాగిస్తున్నారు. అయిదు సంవత్సరాలుగా మలయా ప్రజలు బ్రిటిష్ సేనలను ప్రతిఘటిస్తూ వికోచిత పోరాటం జరుపుతున్నారు. అమెరికా ప్రభుత్వం పాకిస్తాన్ ప్రజల కోర్కెకు వ్యతిరేకంగా మహమ్మదాలీ ప్రభుత్వంతో సైనిక సంధి చేసుకొంది. భారత దేశంలో ఫ్రెంచి, పోర్చుగీసు సామ్రాజ్యవాదులు తమకు వ్యతిరేకంగా పోరాడే ప్రజలపై దారుణమైన హింసాకాండ అమలు జరుపుతున్నారు. ఆ స్థావరాలు భారతదేశంలో సంలీనమవాలనే ఉద్యమం రోజు రోజుకు తీవ్రమవుతోంది.

ఈ స్వాతంత్ర్య పోరాటాలను అణచడానికి, ఆసియా ప్రజల్ని లొంగదీసుకోడానికి అమెరికాప్రభుత్వం దురాక్రమణ చర్యలకు పూనుకొంటూంది. చైనా ప్రజారిపబ్లిక్‌కు వ్యతిరేకంగా ఆసియా - పసిఫిక్ దేశాలతో ఒక యుద్ధకూటమిని నిర్మించడానికి సన్నాహాలు జరుపుతోంది. పసిఫిక్ మహాసముద్రంలో హైడ్రోజన్ బాంబు ప్రయోగాల ద్వారా ఆసియా ప్రజల్ని హడలగొట్టించ జూస్తోంది. ఇండోచైనా యుద్ధంలో ప్రత్యక్షంగా జోక్యం కలిగించు కొంటూంది.

ఆసియాలో శాంతి స్థాపనకు ఉద్దేశింపబడిన జనీవా సమావేశాన్ని భగ్నంచేయడమే అమెరికా ఉద్దేశమని యీ చర్యలు స్పష్టం చేస్తున్నాయి.

కాని స్వాతంత్ర్య ప్రియులు, శాంతికాముకులు సామ్రాజ్యవాదుల యుద్ధ సన్నాహాలను, దురాక్రమణ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నారు. హైడ్రోజన్ బాంబు ప్రయోగాలను, సెటో - అమెరికా సైనిక సంధిని భారత దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు నిరసిస్తున్నాయి. ఫ్రెంచి - పోర్చుగీసు స్థావరాలలో ప్రజలు సాగిస్తున్న సంలీనోద్యమాన్ని భారత ప్రజానీకం బలపరుస్తోంది. జనీవా సమావేశానికి ముందే ఇండోచైనాలో యుద్ధవిరమణ జరగాలని, హైడ్రోజన్ బాంబు ప్రయోగాలను తాత్కాలికంగానైనా ఆపుచేయాలని, రిఫరెండం ప్రసక్తి లేకుండా విదేశస్థానరాలు భారతదేశంలో సంలీనమవాలని, ఐక్యరాజ్యసమితిలో చైనా ప్రజా రిపబ్లిక్‌కు స్థానముండాలని, నెహ్రూ అనేకసార్లు హెచ్చరించాడు. అమెరికా ప్రభుత్వం విమానాల్లో ఫ్రెంచి సైనికుల్ని ఇండోచైనాకు చేర వేయడంలో భారత భూభాగాన్ని ఉపయోగించుకోనివ్వం అని ప్రాన్సుమెంటులో ఆయన స్పష్టం చేశాడు.

భారత ప్రధాని చేసిన యీ ప్రకటనలు శాంతి ఉద్యమానికి చైనా తోడ్పడతాయి. వాటిని యానన్మంది ప్రజలు హృదయపూర్వకంగా బలపరుస్తారు.

అమెరికన్ పాలకవర్గం యీ ప్రతిఘటన ముందు పిచ్చెత్తి నట్లు వ్యవహరిస్తోంది. రోజు రోజుకు యుద్ధసన్నాహాలెక్కువ చేస్తూంది. బెదరింపుల యుద్ధాన్ని తీవ్రతరం చేస్తూంది.

ఈ ప్రయత్నాలను ఓడించడంలో భారత ప్రజలు తీవ్రంగా కృషిచేయాలి. రేపు జరుగబోయే ఆసియా దినోత్సవంలో అన్నివర్గాలప్రజలు, అన్నిపార్టీల వారు పెద్ద యెత్తున పాల్గొని, ఆసియాలో సామ్రాజ్యవాదుల దురాక్రమణ చర్యలను సహించబోమని ప్రకటించాలి. ఆసియా భవిష్యత్తును ఆసియా ప్రజలే నిర్ణయించుకుంటారని, సామ్రాజ్యవాద ప్రభుత్వాల జోక్యాన్ని ప్రతిఘటిస్తామని ఎలుగెత్తి చాటాలి. ప్రపంచ ప్రజల శక్తి ముందు సామ్రాజ్యవాద హంతకుల కుట్రలు భగ్నం కాక మానవు.

నెల్లూరు జిల్లాలో పోలీసు దాడులు

క్రిందటి నెల 20 వ తేదీన ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం తరఫున కర్నూలులోజరిగిన రైతు-కూలీయాత్ర సందర్భంలోకంభం స్టేషన్ సద్ద ఎవరో రైలుపట్టాలు తొలగించారని, రెలిగ్రాఫ్ తీగలు త్రెంచారనే సాకుతో నెల్లూరుజిల్లాలోని దర్శి, పొదిలి, కనిగిరి, కందుకూరు తాలూకాలలోని గ్రామాలమీద పోలీసులు విశృంఖలంగా దాడులు సాగించి, అమాయకులైనగ్రామస్తుల్నీ, ప్రజాసంస్థల కార్యకర్తలనూ అరెస్టు చేసి నిర్బంధించారు.

ఆంధ్ర శాసన సభ్యులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, ఎస్. కాశిరెడ్డిగారలు ఆంధ్రప్రభుత్వపు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు సమర్పించిన మెమోరాండంలో ఆ వివరాలు పేర్కొనబడ్డాయి. (లోగడ విశాలాంధ్రలో ఆ వార్తలు ప్రకటింపబడ్డాయి) గ్రామ పెత్తందార్లు తమ వ్యతిరేకులమీద కక్ష సాధించడానికి పోలీసులచేత ఈ విధంగా అరెస్టు చేయిస్తున్నట్లు వారు నిదర్శనలు చూపెట్టారు. తమకు కావలసిన వ్యక్తులు యింట్లలో లేనప్పుడు మిగతా వారిని బండబూతులు తిట్టటం, కొట్టడాలను అరెస్టుచేయడం మొదలైన చర్యలు అధికార దుర్వినియోగం తప్ప వేరు కాదు. కంభం ఘటనల్లో తమ కెట్టి సంబంధంలేదని కమ్యూనిస్టు పార్టీ, రైతు సంఘం స్పష్టంగా బహిరంగ ప్రకటనలు చేశాక కూడా ఆ సంఘాల కార్యకర్తలను అరెస్టుచేసి నిర్బంధించడం రాజకీయ కక్షతో చేసిన పని తప్ప వేరుకాదు. ప్రజా ఉద్యమాలకు బద్ధశత్రువులైన భూస్వాముల తాబేదార్లుగా పోలీసు అధికార్లు వ్యవహరించడంక్షంతవ్యంకాదు.

వెంటనే ప్రభుత్వం అరెస్టు చేయబడిన వారందరిని విడుదల చేసి కేసులను ఉపసంహరించుకోవాలని, అధికార దుర్వినియోగం చేసిన పోలీసు ఆఫీసర్ల మీద చర్యతీసుకోవాలని డిమాండు చేస్తున్నాం.

విశాఖ తాలూకాలో నీటి వనరులు

చెరువులు మరమ్మతు చేయాలని అభ్యర్థన

గుల్లలపాలెం, ఏప్రిల్ 16

విశాఖ తాలూకాలోనున్న చెరువులు మరమ్మతు చేసి నరవకొండ వాగు జలాలను సద్వినియోగం చేయాలని కోరుతూ తాలూకా రైతు నాయకులు శ్రీ వైదాడ లచ్చన్నగారు యీ దిగువ వివరాలు వ్రాస్తున్నారు.

నందికొండ వాగు విశాఖ తాలూకా కణితి ఫిర్కాలో నరవకొండకు సమీపంలోపుట్టి తూర్పుదిశగాప్రవహిస్తూంది. ఈవాగుజలాలను పూర్తిగావినియోగించి యీ ప్రాంతాలను అభివృద్ధి పరచేందుకు యేన్నో అవకాశాలున్నాయి. నిత్యము వాగ్దానాలతో నూరిన ప్రణాళికలతో కాలవెళ్లబుచ్చుతున్న నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈవాగుక్రింద నున్న చెరువులు మరమ్మతుచేసి వెనుకపడివున్న ఈ ప్రాంతాలఅభివృద్ధికి పూనుకోకపోవడం క్షంతవ్యంగాదు.

ఈవాగుజలాలనీరు లభించే తుంగలాం నేల్ళ చెరువు, గొల్లపాల చెరువు, పెద్ద చెరువు, కారి చెరువు మొదలగు 7 చెరువులు మరమ్మతులు లేక నీరు నిలవక భూములు సాగు అగుటలేదు.

ఈ చెరువులను మరమ్మతు చేసినట్లయితే వీటిక్రింది భూములలో అధిక పంటలు పండించడమే గాక విశాఖ తాలూకాలో ఆహారధాన్యాల కొరత తీరుతుంది. గనుక ప్రభుత్వం వెంటనే పై చెరువుల మరమ్మతులకు పూనుకోవాలని కోరుతున్నాను.

కాశ్మీర్‌లో అమెరికా పరిశీలకుల సమస్య

తృప్తికరంగా పరిష్కరించబడిందట

న్యూయార్కు, ఏప్రిల్ 21

కాశ్మీర్‌లో ఐ. రా. స. పరిశీలుగా అమెరికా జాతుండరాదని భారతదేశం తెల్పిన అభ్యంతరాలు ఇప్పుడు తొలగి పోయాయని, ఆ సమస్య పరిష్కార మయిందనీ తెలుస్తోంది.

ఐ. రా. స. కార్యదర్శితో భారత ప్రతినిధులు మాట్లాడిన ఫలితంగా ఈ వివాదం సమసిపోయింపట. అమెరికా పరిశీలకులు తమ మాతృదేశానికి వెళ్లిపోయిన తర్వాత వారి స్థానే ఇతర దేశీయులను నియమించడానికి ఐ. రా. స. కార్యదర్శి అంగీకరించాడు. ఈ వేసవిలోగా 18 మంది అమెరికా పరిశీలకుల పనిముగుస్తుందట.

వీరి స్థానే ఏ దేశాలవారిని నియమించేదీఇంకా తెలియదు.

కాని ఇదివరకటి అనుభవాన్ని బట్టి ఆ పరిశీలకులకు యుద్ధంలో అనుభవం, ఇంగ్లీషుభాష మాట్లాడే శక్తి కావాలట.

అందుచే కామన్వెల్తు దేశాలనుండి కొరియాలో యుద్ధంచేసిన దేశాలనుండి బహుశా పరిశీలకులను ఎన్నుకొంటారని తెలుస్తోంది.

ఇదివరలో ఆయా దేశాల పరిశీలకుల సంఖ్య ఇది: ఆస్ట్రేలియా (7), బెల్జియం (4), కెనడా (5), చిలీ (2), డెన్మార్క్ (2), న్యూజిలాండ్ (3), స్వీడన్ (2), బ్రిటన్ (2), అమెరికా (18).

వీరుగాక అయిదుగురు అమెరికా పౌరులు కూడా వున్నారు.

పారా మునిసిపాలిటీ రద్దు

కలకత్తా, ఏప్రిల్ 21

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అన్నిటికంటె పెద్దదైన పారా మునిసిపాలిటీని రెండు సంవత్సరాలపాటు "అనమర్థత" పేరుతో ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మునిసిపాలిటీలో 7 లక్షల మంది ప్రజలున్నారు. ఏటా 60 లక్షల రూపాయల ఆదాయం వస్తుంది.

పారా మునిసిపాలిటీలో పౌర సంఘటనకు సెలవిచ్చివుంది. కాంగ్రెస్ పార్టీ సభ్యులుగా వున్నారు.

నెల్లూరుజిల్లా గ్రామాలపై పోలీసుదాడులు అరెస్టులు

దర్యాప్తు జరపాలని పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు శాసనసభ్యుల విజ్ఞప్తి

కర్నూలు, ఏప్రిల్ 20

నెల్లూరుజిల్లా గ్రామాలపై జరిపిన అక్రమ దాడులు, నిర్బంధాలను గురించి వెంటనే దర్యాప్తు జరపాలని కోరుతూ శాసనసభ్యులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ యస్. కాశిరెడ్డిగారు మొన్నను ఇక్కడ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను కలుసుకొని ఒక మెమొరాండమును సమర్పించారు.

అందులో యీ దిగువ వివరాలు పేర్కొన్నారు.

"కర్నూలు రైతు - కూలీయాత్ర సందర్భంలో కంభంలో జరిగిన ఘటనలను సాకుగా తీసుకొని పోలీసులు నెల్లూరుజిల్లాదర్శి, పొదిలి, కనిగిరి, కందుకూరు తాలూకాలలో విచ్చలవిడిగా దాడులు అరెస్టులు కొనసాగించారు.

కంభం ఘటనలతో తమ కేవిధమైన సంబంధములేదని కమ్యూనిస్టుపార్టీ, రైతుసంఘం, కూలీ సంఘాల తరఫున పదే పదే ప్రకటనలు చేయడంకూడా జరిగింది.

కానిస్థానికభూస్వాముల సలహాలపై పోలీసులు అనేక గ్రామాలలో రైతు సంఘం, కమ్యూనిస్టుపార్టీలనాయకులను నిర్బంధ లేకుండా వెంటాడి అరెస్టులు చేసిన ఉదాహరణ లెన్నో వున్నాయి. పొదిలి సర్కిల్ ఇన్‌స్పెక్టరు, ముండ్లమూరు సబ్ ఇన్‌స్పెక్టరు ఉభయులు మారెళ్ళ గ్రామ భూస్వాముని దిగిశాల రామారెడ్డి సలహాపై మారెళ్ళగ్రామంపై దాడిచేసి రామిరెడ్డి చెప్పినవారందరిని అరెస్టు చేశారు.

ఆ విధంగా అరెస్టు చేయబడిన వారిలో అనేకులు కర్నూలు యాత్రకే పోనివారు వున్నారు.

ఈ సందర్భంలో పొదిలి సర్కిల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యొక్క అసభ్య ధోరణిని గురించి మీ దృష్టికి తేదలచుకున్నాం.

దర్శి తాలూకాకు సంబంధించిన 8 మందిని అరెస్టుచేసి గిద్దలూరు సబ్ జైలు వరండాలో వుంచారు. వారి యోగక్షేమాలు విచారించేటందుకు వెళ్ళిన ఆ తాలూకా శాసన సభ్యులు శ్రీ యస్, కాశిరెడ్డిగారిని ఆ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హద్దులు మీరి తూలనాడాడు.

ఈ దాడులు, నిర్బంధాల వల్ల యీనాడు ప్రజలలో ఒక విధమయిన భయోత్పాతం వ్యాపించింది.

స్థానిక శాసనసభ్యుల, ప్రజానాయకుల సహకారంతో మీరు స్వయంగా పై ఘటనలను గురించి దర్యాప్తు జరపాలని కోరుతున్నాం."

"పాకిస్తాన్‌తో ఎన్నడూ కలవబోము"

కాశ్మీర్ ప్రధాని స్పష్టీకరణ

జమ్మూ, ఏప్రిల్ 21

కాశ్మీర్ పాకిస్తాన్‌తో ఎన్నడూ సంలీనం కాదని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ నిన్న ప్రకటించారు.

రణబీర్ సింగ్ పురంలో పెద్ద సభలో ఆయన మాట్లాడుతూ, కాశ్మీర్ సమస్యపై పార్లమెంటులో మహమ్మదాలీ ప్రకటనను ప్రస్తావించి ఇలా అన్నారు:

"కాశ్మీర్ పాకిస్తాన్‌తో కలుస్తుందని వారు భావిస్తున్నారు. కాని ఆరోజు ఎన్నటికీ రాదని నేను ప్రకటిస్తున్నాను. ప్లెబిసైట్ తీసుకోడం కాశ్మీర్ ప్రజల స్వంత వ్యవహారం. ప్లెబిసైట్ తీసుకోనవచ్చు. తీసుకోకపోనూవచ్చు. పాకిస్తాన్ బెదరింపులకు కాశ్మీర్ లొంగదు.

ఆటం, హైడ్రోజన్ బాంబులు కూడా కాశ్మీర్ ప్రజల మనోనిబ్బరాన్ని చెడగొట్టలేవు.

నేను ఖటీంచేసిన ఉపన్యాసాలకు బాధ్యుణ్ని అధ్యక్షుడు చెప్పాడు. నా ప్రసంగాలు కాశ్మీర్ ప్రజల వాంఛలను ప్రతిబింబిస్తున్నాయి. నాని యుద్ధసన్నాహాలు చేస్తున్న పాకిస్తాన్ ఉద్దేశ్యాల విషయమేమిటి?"

ఆయన ఏడు సంవత్సరాలలో కాశ్మీరులో భూసంస్కరణలు చేసిన కృషిని బక్షీ గులాం మహమ్మద్ ప్రస్తావించి అభినందించారు. పాకిస్తాన్ పిలిచినంతనే కాశ్మీర్‌ను భారతి సైన్యం స్వీకరించిందన్నారు.

అవామీ ముస్లిం లీగ్‌లో ముస్లిమేతరులకు స్థానం

ఢాక్కా, ఏప్రిల్ 21

తూర్పు పాకిస్తాన్ అవామీ ముస్లిం లీగ్‌లో ముస్లిమేతరులను కూడా చేర్చుకోడానికి ఆలోచించుతున్నట్లు తెలుస్తూంది.

అవామీ ముస్లిమ్‌లీగ్, తూర్పు బెంగాల్ ఐక్యసంఘటనలో ముఖ్యమైన పార్టీ.

మౌలానా అబ్దుల్ హమీద్ ఖాన్ భషానీ ఇలా ప్రకటించాడు.

"అవామీ ముస్లిమ్‌లీగ్ కార్యనిర్వాహకవర్గం, జిల్లా, ప్రాంతీయ అవామీ ముస్లిమ్‌లీగ్ శాఖల అధ్యక్షకార్యదర్శుల సంయుక్త సమావేశం 'తూర్పు పాకిస్తాన్ అవామీ ముస్లిమ్‌లీగ్' పేరును ముస్లిమ్ అనే పదంలేకుండా 'తూర్పు పాకిస్తాన్ అవామీలీగ్'గా మార్చాలని నిశ్చయించింది. ఈ నిర్ణయాన్ని వచ్చే సభలో ధృవపరుస్తారని నా విశ్వాసం.

"ప్రజాతంత్రవాదులంతా, చిత్తశుద్ధి గలవారంతా అవామీలీగ్‌లో చేరాలని, సౌభ్రాతృత్వమైన ప్రజాతంత్ర పాకిస్తాన్ నిర్మించడానికి పాటుపడాలని కోరుతున్నాను."

డిన్ బీన్ ఫూ దుర్గానికి మరింత సహాయం కావాలట

ఫ్రెంచి సేనాని ఆక్రందన

పారిస్, ఏప్రిల్ 21

డీన్‌బీన్‌ఫూ చుట్టూ వియత్‌మిన్ సేనలు తమ బలగాన్ని మరింత బిగించినందున తక్షణం సహాయం పంపకలసిందని అక్కడి ఫ్రెంచి సేనాని ప్రెస్టియన్ డిశాట్రీస్ రేడియోద్వారా నేడు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తూంది.

అక్కడ గాలిగుమ్మటాల ద్వారా సేనలను, ఆహారపదార్థాలను, మందుగుండు సామగ్రిని చేరవేసిన ఫ్రెంచి వైమానికులు ఇలా తెలియజేస్తున్నారు.

"డీన్‌బీన్‌ఫూలో గత 24 గంటలలోను ఫ్రెంచిసేనలు కొత్తకందకాలు త్రవ్వి, ముళ్ళకంచెను సరింత కట్టుదిట్టంగా ఏర్పరచుకొన్నారు."

డీన్‌బీన్‌ఫూలోని సేనలను ఖాళీ చేసి వాటిస్థానే నింపడానికి అదనపుసేనలు ఫ్రెంచిసైన్యాధిపతి నవారేకు ప్రస్తుతం అందుబాటులో లేవని సైనిక పరిశీలకులంటున్నారు.

మధ్య లావోస్‌లోను, అన్నామ్‌లో కాంబోడియాలోను ఫ్రాన్సు అపజయాలనుపొందుతున్నది. దీనికి తోడుఎర్రనదీ డెల్టాలో వియత్‌మిన్ సేనలు విధ్వంసక కృత్యాలు సాగిస్తున్నాయి. ఈ పరిస్థితులలో అదనపు సేనలను పంపడం సాధ్యం కాదట.

డీన్ - బీన్ - ఫూ మూడువంతులు ముళ్ళతీగెలతోను, మందుపాతరలతోను నిండివుంది. ప్రతి చదరపు గజానికి ఇద్దరు మనుష్యులుంటారు. డీన్-బీన్-ఫూ సంటభూములన్నీ బాంబుల, తుపాకుల మచ్చలతో నిండివున్నాయి.

విద్యాలయ, గ్రంథాలయ అటెండర్ల సంఘం

ప. గో. జిల్లా మహాసభకు సన్నాహాలు

పాలమూరు, ఏప్రిల్ 20

పశ్చిమ గోదావరి జిల్లాలోని విద్యాలయ, గ్రంథాలయ అటెండర్ల సంఘ నిర్మాణం కొరకు స్థానాలలో జిల్లా మహాసభ ఏర్పాటు చేయబడుతున్నదని, ఇందుకుగాను తమ సూచనలు పంపవలసిందని కోరుతూ రాష్ట్రానికు పాలమూరు బోర్డు హైస్కూలు అటెండరు శ్రీ పట్టాల తీపయ్యగారు సోదర అటెండర్లందరికి ఒక విజ్ఞప్తి చేశారు.

ఇండోచైనాలో ఫ్రెంచి సేనల విపరీత నష్టాలు

నవచైనా వార్తాసంస్థ ప్రకటన

లండన్, ఏప్రిల్ 21

ఇండోచైనాలోని వివిధ యుద్ధరంగాలలో ఏప్రిల్ నెల మొదటి పక్షం రోజులలోను, 7200 మంది ఫ్రెంచి సేనలను వియత్‌మిన్ సేనలు నష్టపరచాయని నేడు నవచైనా వార్తాసంస్థ తెలియజేసింది.

మార్చి 30 నుండి ఏప్రిల్ మూడవ తేదీలోగా డీన్‌బీన్‌ఫూపై సాగించిన రెండవ దశ యుద్ధంలో 2300 మందిని నష్టపరచారని కూడా నవచైనా వార్తాసంస్థ తెలియ జేసింది.

నవచైనా వార్తా సంస్థ ఇంకా ఇలా వివరించింది.

"డీన్‌బీన్ ఫూ పరిసరాలలో మాగ్ తాన్‌కు ఉత్తరంగా ఉన్న 5 మిట్టలలోను నాల్గింటిని వియత్‌మిన్ సేనలు ఆక్రమించాయి. మార్చిసెల మధ్యలో వియత్‌మిన్ దాడి ప్రారంభమయిన నాటినుండి ఇప్పటి వరకు 5 వేల మందిని ఇన్చుట ఫ్రెంచివారు నష్టపడ్డారు. సేనలను, మందు సామగ్రిని, పెట్రోల్‌ను మోసుకు వెళ్లుతున్న అయిదు రైళ్లను వియత్‌మిన్ సేనలు విధ్వంసం చేశాయి. హానోయ్, హైఫాంగ్‌ల మధ్య రైల్వే లైనును కూడా నాశనం చేశాయి."

వియత్‌నామ్ తూర్పు కోస్తాలో టూరాన్ అనే ముఖ్య ఫ్రెంచి విమాన, నావికాశ్రయం వద్ద నున్న డానంగ్ పట్టణంపై వియత్‌మిన్ సేనలు దెబ్బ తీశాయని, వియత్‌మిన్ రేడియో నిన్న ప్రకటించింది. 105 మందిని వశపరచుకొన్నామని కూడా ఈ రేడియో చెప్పింది. వియత్‌మిన్ విమాన ప్రతికూల శతఘ్నుల మూలంగా ఫ్రెంచి గాలి గుమ్మటపుసేనలు, సన్నయిలు చెల్లాచెదరుగా పడిపోతున్నాయని కూడా ఈ రేడియో ప్రకటించింది.

ఫ్రాన్స్, వియత్‌నాం సంప్రతింపులు

జెనీవాకు ముందుగానే ఒడంబడికకు యత్నం

పారిస్, ఏప్రిల్ 21

వియత్‌నామ్‌కు 'స్వతంత్ర' ఇచ్చే విషయంలో జరుగుతున్న సంప్రతింపులను త్వరగా జయప్రదం చేయడానికి తన పలుకుబడిని ఉపయోగించవలసిందని బావ్‌దాయికు ఫ్రెంచి ప్రధాని లానియల్ విజ్ఞప్తి చేశాడు.

జెనీవాసభకు ముందే ఫ్రాన్సు, బావ్‌దాయి ప్రభుత్వాల మధ్య ఒక ఒడంబడిక జరుగుతుందని అభిజ్ఞులు అనుకుంటున్నారు.

ఈ విషయమై గత ఆదివారాలుగా సంప్రతింపులు కొనసాగుతున్నాయి.

వియత్‌మిన్ సేనలతో రహస్య సంప్రతింపులు ఫ్రాన్సు జరుపుతున్నదని టోకియో నుండి ప్రకటింపబడిన వార్తలు అబద్ధమని లానియల్, బావ్‌దాయికు హామీ ఇచ్చాడు.

కాన్పూర్ కార్మికులపై బాష్పవాయువు

కాన్పూర్, ఏప్రిల్ 21

ఇక్కడొక జవుళి మిల్లు కార్మికులపై నేడు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. రెండవ షిఫ్టుకు వెళ్లిన 800 మంది కార్మికులు బోనస్ కోరగా, యజమానులు నిరాకరించారు. అంతట కార్మికులు మిల్లు కార్యాలయంలో ఆస్తిని ధ్వంసం చేశారని, పోలీసులువచ్చి, లాఠీఛార్జీ, బాష్పవాయువు ప్రయోగం చేశారని, యజమాని అంటున్నారు.

ఒక స్థానిక కమ్యూనిస్టు నాయకుడితోపాటు 6 గురు కార్మిక నాయకులు అరెస్టు చేయబడ్డారు. ఇద్దరు కార్మికులు మరణించారన్నవార్త నిరాధారమని ప్రభుత్వ ప్రకటన తెలిపింది.

ఎలక్ట్రిసిటీ కార్మికుని సత్యాగ్రహం వాయిదా

విశాఖపట్నం, ఏప్రిల్ 20

విశాఖపట్నం ఎలక్ట్రిక్ కార్మికసంఘ కార్యకర్త శ్రీరామచంద్రరావుగారు, మర్చంట్స్, ఆపరేటివ్ సభ్యులతో పనివారి ఇంక్రిమెంట్లు గురించి 16 వ తేదీన జరుపబడవలసిన సత్యాగ్రహం అధికారుల హామీతో వాయిదా వేయబడింది. ఇంక్రిమెంట్లు మంజూరు చేయు కార్యక్రమం త్వరలో ప్రారంభించుతున్నామని అధికారులు తెలియజేశారని తెలుస్తోంది.

కమ్యూనిస్టుపార్టీ నిధికి రు 3,500 ల విరాళం

తాడేపల్లిగూడెం తాలూకా ప్రజలచే సమర్పణ

[విశాలాంధ్ర విలేఖరి]

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 20

పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెం తాలూకా ప్రజానీకం కమ్యూనిస్టుపార్టీ నిధిక్రింద రు 3,500 లు నగదు రూపంలోను, రు 2,000 లు వాగ్దానరూపంలోను ఇచ్చారు.

శ్రీ తరిమెల నాగిరెడ్డి ప్రభృతులు నిధి సేకరణ సందర్భంలో ఏలూరు తాలూకా పర్యటన ముగించుకొని గణపవరంమీదుగా గూడెం వెళ్లుతున్నారని తెలిసికొని కాగుపాడు రైతులు తమ్మంతా వ్యవధి లేకపోయినా, అప్పటికప్పుడు రు 400-0-0 లు వసూలుచేసి పార్టీ నిధికి సమర్పించారు.

ఆడవికొలను, క్రొవ్విడి వగైరా గ్రామాల రైతులు ఆడవికొలను ఆహ్వానించి, కాంగ్రెసుశాసనసభ్యుడు మూర్తిరాజు చినకాపవరం కాల్వకు గండికొట్టి మురుగు కాల్వకు నీటిని తీసుకొనిపోయి పై గ్రామాల భూములకు నీటి కరువుకలుగజేసి, పంటలకు నష్టం కలిగించారని తెలియజేస్తూ, అప్పట్ట జరిగిన బహిరంగసభలో వినతి పత్రం ఇచ్చారు.

గత నాలుగు సంవత్సరాలనుండి మూర్తిరాజు తమకుచేసే అన్యాయాలను వివరిస్తూ, ఆ అన్యాయానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రతిపక్ష నాయకులు తమకు తోడ్పడాలని కూడ ఆ వినతిపత్రంలో కోరారు.

స్థానికపాఠశాల మేనేజరు, ప్రస్తుత విద్యావిధానంలో లోపాలను గురించి, ఉపాధ్యాయుల యిక్కట్లను గురించి ఒక వినతిపత్రం సమర్పించారు.

గణపవరం గ్రామసేవా సంఘంవారు పంచాయతీ బోర్డు హెడ్ గుమాస్తా చేస్తున్న అన్యాయాలను వివరించుతూ వేరొక వినతిపత్రం ఇచ్చారు. పార్టీ నిధి క్రింద రు 100-0-0 లు వాగ్దానం చేశారు.

మధ్య మధ్య గ్రామాలలో గ్రామ ప్రజానీకం నాగిరెడ్డిగారికి అఖండ స్వాగతం ఇచ్చారు.

తాడేపల్లిగూడెంలో పదివేలమందితో సభ

గత మంగళవారం రాత్రి 8 గంటలకు తాడేపల్లిగూడెంలో, రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఉద్దరాజు రామంగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. సభకు మహాసంఖ్యలో 10,000 మంది ప్రజలు వివిధ గ్రామాల నుండి వచ్చారు.

ముఖ్యంగా బోడవరం వ్యవసాయ కూలీలు వందమంది, జమీందారు దౌర్జన్యాలనుగురించి తెలియజేసే నిమిత్తం చుట్టుమూటలలో 13, 15 మైళ్ళనుండి కాలినడకను వచ్చారు.

ఆంధ్రప్రభుత్వ విధానాలు పిచ్చితుక్లక్ పరిపాలనలాగున్నాయని సోదాహరణంగా వివరిస్తూ సభాధ్యక్షులు శ్రీ రామంగారు మాట్లాడారు.

తరువాత శ్రీ గారపాటి సత్యనారాయణగారు మాట్లాడుతూ, నాగిరెడ్డిగారి పర్యటనోద్దేశ్యాన్ని వివరించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "ఈనాడు కమ్యూనిస్టుపార్టీపై అనేక బాధ్యతలున్నాయి. వాటిని అధిగమించి విశాలాంధ్ర సాధనకు కృషి చేయవలసిన బాధ్యత ఎంతో యుంది. వీటన్నింటినీ సక్రమంగా నిర్వర్తించాలంటే 'విశాలాంధ్ర' దినపత్రిక ఈ రోజున ఎంతో అవసరము. వీటన్నింటిని నడపాలంటే ప్రజానీకము అంతా సుకండవడగాయుండి విరాళాలివ్వాల"ని కోరుతూ తమ ఉపన్యాసాన్ని విరమించారు.

తరువాత శ్రీ నాగిరెడ్డిగారు మాట్లాడుతూ ఇలా అన్నారు.

"ప్రజలు కమ్యూనిస్టుపార్టీ యెడల ఉండే ప్రేమచేతనే విరాళాలు ఇస్తారు. ఏ ఏ ప్రజలు ఏయే పార్టీలకు విరాళాలు ఇస్తారో దానినిబట్టి ఏ ఏ పార్టీ ఏ ఏ ప్రజలకు ప్రాతినిధ్యం వహించుతుందో అర్థమౌతుంది."

కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాన్ని వివరించుతూ, నెహ్రూగారు కమ్యూనిస్టుపార్టీపై చేసే నిందలు ఎంత నిరాధారమైనవో వివరించారు. కమ్యూనిస్టుపార్టీ కేంద్రా, రైతు కేంద్రా విడిగానుండే సమయం అయినప్పుడు వీరిద్దరూ నిండా ప్రజాసేవాన్ని ఇంతింతయనా నెత్తినా ఒకప్పుడు ఆ జెండాలను గౌరవించి, పాండిత్య రోజులను ఎత్తిచూపించారు.

బౌనులో రు1400-0 0 గ్రామాలలో రు 2100-0-0 వసూలుచేసిన విరాళాలను శ్రీ కపర్దిగారు ప్రజల తరఫున శ్రీ నాగిరెడ్డిగారికి సమర్పించారు.

శ్రీ నాగిరెడ్డిగారు ప్రజలు సమర్పించిన విరాళాలను స్వీకరిస్తూ ఇలా అన్నారు.

"ఇక్కడ మా మిత్రుడు మేం మాట్లాడినదంతా వ్రాస్తున్నారు. ప్రజలు మాకిచ్చిన విరాళాలకూడా వ్రాస్తారని, మాకు ప్రజలలో ఆదరణ ఏవిధంగా వుందో ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చి రప్పాయుండి కమ్యూనిస్టుపార్టీకి డబ్బు వస్తూందనే నింద్యలను ప్రభుత్వం ఉపసంహరించుటకు తోడ్పడతానని ఆశిస్తున్నా" అన్నారు.

చిన్నాయగూడెం

శ్రీ తరిమెల నాగిరెడ్డిగారి పశ్చిమ గోదావరిజిల్లా పర్యటన సందర్భంలో ఈనెల 14 వ తేదీన చిన్నాయగూడెంలో బహిరంగసభ జరిగింది. చుట్టుపట్ల నాలుగైదు గ్రామాలనుండి ప్రజలు వచ్చారు. జిల్లా కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ సంకు అప్పారావుగారు సభకు అధ్యక్షతత వహించారు.

శాసనసభ్యులు శ్రీ పిన్నమనేని రామచంద్రరావుగారి పరిచయవాక్యాల అనంతరం గ్రామ వ్యవసాయ కూలీ, రైతు, యువజన సంఘాల తరఫున శ్రీ నాగిరెడ్డిగారికి స్వాగత పత్రాలు, వినతి పత్రాలు సమర్పించబడ్డాయి.

పిమ్మట శాసనసభ్యులు శ్రీ గారపాటి సత్యనారాయణగారు ప్రసంగిస్తూ, కమ్యూనిస్టుపార్టీకి విరివిగా విరాళాలివ్వవలసిందిగా విజ్ఞప్తిచేశారు. శ

స్త్రీల అసమానతను చట్టరీత్యా తొలగించాలి

మహిళాహక్కుల దినోత్సవసభలో రాష్ట్ర మహిళా సంఘాధ్యక్షురాలి హెచ్చరిక

విజయనగరం, ఏప్రిల్ 22

"సనాతనుల, అభివృద్ధి నిరోధకుల ఆటంకాలను త్రోసివేసి, లోగడ చేసిన వాగ్దానాలను అనుసరించి స్త్రీల అసమానతను చట్టరీత్యా తొలగించాలి" అని ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘ అధ్యక్షురాలు డాక్టర్ శ్రీమతి లక్ష్మి ఇచట జరిగిన ఒక స్త్రీల సభలో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

స్థానిక మహిళాసంఘ యాజమాన్యాన లేడీస్ రిక్రియేషన్ క్లబ్బులో 19 వ తేదీన మహిళా హక్కుల దినోత్సవ సంబర్భంలో ఈ సభ జరిగింది. సభకు శ్రీమతి మలిరెడ్డి చంద్రావతి అధ్యక్షత వహించారు.

సభా ప్రారంభంలో శ్రీమతి గంగ మాట్లాడుతూ భవిష్యత్ జీవితాన్నంతా నిర్ణయించే వివాహ విషయంలో స్త్రీకి పూర్తి స్వేచ్ఛ ఉండాలని అన్నారు.

తరువాత డాక్టర్ శ్రీమతి లక్ష్మి గారు తమ ప్రసంగంలో యిలా అన్నారు.

వాగ్దానాలను అమలు చేయాలి

"ఇన్ని సంవత్సరాల కాంగ్రెసు పరిపాలన తర్వాత స్త్రీల ప్రాథమిక హక్కులైన వివాహ స్వాతంత్ర్యం, పౌరసత్వ హక్కు మొదలైన వాటి గురించి ఇంకా ఆందోళన చేయవలసి వస్తున్నదంటే చాల విచారించవలసిన విషయం. ఎందుకంటే ఎన్నో సంవత్సరాలక్రిందట పురుషులతో బాటు స్త్రీలకు కూడా సమాన హక్కులు ఆంగీకరించుతూ కరాచీ కాంగ్రెసుసభలో నాయకులు ఉద్ఘాటించుతూ తీర్మానించారు. అయినా హిందూలా సవరణ బిల్లు ఇన్ని సంవత్సరాలుగ ఇన్ని సార్లు వాయిదా వేయడం చూస్తే సనాతనుల అభివృద్ధినిరోధకుల ఆందోళనకు ప్రభుత్వం లొంగిన దని చెప్పక తప్పదు. దేశంలోని మహిళలందరూ ఏకగ్రీవంగా స్త్రీకి వున్న అసమానతలు చట్టరీత్యా తొలగించాలని ఒకవైపు ఆందోళనచేస్తున్నారు. రెండవ వైపున హిందూ లా బిల్లును ఆమోదించి తీరాలని రెండు సంవత్సరాల క్రిందట పార్లమెంటు సమావేశములో గర్జించిన నెహ్రూ, ఈరోజున వాయిదాల మీద వాయిదాలకు అంగీకరించడం నిజంగా శోచనీయమైనవిషయం. అందుచేతనైన ఆలస్యం చేయకుండా రేపు రాబోవు సమావేశములో ప్రవేశపెట్టబడు ప్రత్యేక వివాహములబిల్లులతో పాటు హిందూ కోడ్‌లోని తదితర భాగాలనుకూడ, మహిళాసంఘాలు సూచించిన సవరణలతో చట్టంగా చేయాలి"అని శ్రీమతి లక్ష్మిగారు కోరారు.

అంగరాసుసభ విశేషాలు

తరువాత అంగలూరులో జరిగిన రాష్ట్రమహిళా మహాసభా విశేషాలను, నూతన కార్యక్రమాన్ని సభికులకు శ్రీమతి లక్ష్మి వివరించారు. మన హక్కులను సాధించాలంటే, నిర్మాణయులేంగా మహిళా సంఘాలను బలపరచవలసిన అవసరమందని ఉద్ఘాటించారు.

వరకట్నాల పీడ

గుమాస్తా వుద్యోగాలు చేస్తున్న ముగ్గురు నలుగురు యువతులు ఎంతో ఆవేశంతో ప్రసంగించుతూ వరకట్నాలను తీవ్రంగా నిరసించారు. ఈ వరకట్నాల వలన మధ్యతరగతి యువతులు ఇరవై అయిదు ముప్పైసంవత్సరాలు వచ్చినా కూడా కన్యలుగానే వుండవలసివస్తున్నదనీ, వివాహాలవిషయంలో కూడా 'చీకటిబజారు'ఎక్కువయిందనీ, ఇటు ఆడపిల్లలు పెండ్లిలేక చదువులేక ఇండ్లలో కుమిలిపోతున్నారనీ, అందుచేత వరకట్నాలను విధిగా ప్రభుత్వము నిషేధించాలనీ స్పష్టంచేశారు. శ్రీమతి పిల్లమ్మగారు దీనిని బలపరుస్తూ మాట్లాడారు.

వచ్చు కనీస వయస్సు 15 నుంచి 16 కు మార్చాలనీ, 16 సం॥లు నిండిన తరువాత గార్డియన్ అనుమతి లేకుండా వివాహం చేసికొనడానికి వివాహాల్ బిల్లులో వీలుకల్గించాలని సభలో తీర్మానించారు.

మరొక తీర్మానంలో వరకట్నాలను నిషేధించాలని ప్రభుత్వాన్ని కోరారు. సభ జయప్రదంగా ముగిసింది.

గూడూరులో

నెల్లూరుజిల్లా గూడూరు పట్టణ మహిళా సమాజం వారి ఆధ్వర్యమున హిందూ కోడ్ బిల్లును బలపరచుటకై 19 వ తేదీన సభ జరుపబడినది. మైకా లేబరు వెల్ఫేరు ఆఫీసరు శ్రీమతి జి. సుశీలాదేవి ఎమ్. ఏ. గారు సభకు అధ్యక్షత వహించారు. అచార్య పి. సి. రెడ్డిగారు హిందూ కోడ్ బిల్లులోని ముఖ్య విషయములను గురించి ఉదాహరణ పూర్వకంగా ఉపన్యసించారు. ప్రస్తుత హిందూ న్యాయశాస్త్రం"శిలాదూపాన్ని"దాల్చిందనిన్నీ సంఘానికి ఉపయుక్తముగా యుండేటట్లు, సజీవమైన న్యాయశాస్త్రముగా దీనిని మార్పు చేయాలంటే క్రోడీకరణ అవసరమనీ అన్నారు.

సమాజం కార్యదర్శి శ్రీమతి గారి ఆదెమ్మగారి వందన సమర్పణముతో సభముగిసింది.

భారత ప్రభుత్వం హిందూకోడ్ బిల్లును త్వరలో చట్టంగా చేయవలసిందిగా కోరుతూ సభలో తీర్మానం చేయడింది.

చిట్టగాంగ్‌లో ఉప్పు రవాణాపై నిషేధాల రద్దు

పాక్ ప్రధాని ఉత్తరువు

కరాచీ, ఏప్రిల్ 21

చిట్టగాంగ్‌లోని ఉప్పు రవాణాపై గల నిర్బంధాలను తొలగించుతూ పాకిస్థాన్ ప్రధాని మహమ్మదాలీ ఉత్తరువు చేశారు.

తూర్పు బెంగాల్ ముఖ్య మంత్రి ఫజ్లుల్ హక్‌కు ఈ విషయం తెలియజేస్తూ ప్రధాని ఒక తంతి నిచ్చారు.

స్థానికంగా తయారు చేసుకొంటున్న ఉప్పురవాణాను నిషేధించుతూ కేంద్ర ఎక్సైజ్ కలక్టర్ చేసిన ఉత్తరువులను తొలగించవలసిందని తూర్పు బెంగాల్ ముఖ్యమంత్రి, ప్రధాని మహమ్మదాలీని ఇదివరలో కోరారు. స్థానిక ఉప్పు వర్తకులు సత్యాగ్రహం చేస్తామని బెదరించారు.

మహమ్మదాలీ ఈ చర్యకు ఫజ్లుల్ హక్ కృతజ్ఞత తెలియజేశారు.

Fresh Stocks Have Arrived !!

Marx - Engles Marxism. V. I. Lenin	1	14	0
The Social and state structure of the U. S. S. R.	0	9	0
Selected Philosophical essays by N. G. Chernishevsky	3	0	0
The origin of the family. Engles	0	9	0
Wages, Labour and capital. Marx	0	3	0
Wages, Price and profit. Marx	0	3	0
The State. V. I. Lenin	0	1	0
Articles on Tolstoy. V. I. Lenin	0	1	0
What is to be done ? V. I. Lenin	0	6	0
Courage	0	3	0
Volga Don canal	0	3	0

Place orders with :

Visalaandhra Publishing House,

Buckinghampet — VIJAYAWADA-2

పర్కాలలో పోలీసు అధికార్ల దురన్యాయం

తన పంటనే కోసుకొన్న రైతు అరెస్టు

పర్కాల, ఏప్రిల్ 16

పర్కాల తాలూకా కాట్రపెల్లి గ్రామంలో జమీందారు కృష్ణారెడ్డివద్ద నిరుడు రామిరెడ్డి అనే ఆయన కొంత భూమిని కొనుక్కొన్నాడు.

జమీందారు ధనం తీసుకొని, నాట్ల సమయంలో భూమిలోకి రాకుండా చెయ్యడానికి రామిరెడ్డిపై దౌర్జన్యాలు చేశాడు. కాని, ఆయన జంకకుండా నాట్లు వేసుకొని, తనచేను కోత కూడా కోసుకొన్నాడు. నాట్ల సమయములో జమీందారు చేసిన దౌర్జన్యాలపై రామిరెడ్డి చేసిన ఫిర్యాదును ఆఫీసర్లు తొక్కిపెట్టేశారు.

కాని, కోతల తర్వాత తన భూమిలో పంటను కోసుకొన్న రామిరెడ్డిమీద జమీందారు పంట దోసిడి చేశాడని రిపోర్టు నివ్వగా అధికారులు వెంటనే రామిరెడ్డినీ, మరి యిద్దరినీ అరెస్టు చేశారు. తాను ఆభూమిని కొన్నట్లూ, ధనం ఇచ్చివేసినట్లు తెలిపే సత్రాలను చూపినా పోలీసు అధికారులు రామిరెడ్డిగారిని అరెస్టు చేశారు.

జర్దా పనివారి ఒకరోజు హర్తాళ్

యజమాని దౌర్జన్యాలకు వ్యతిరేకంగా

కరీంనగర్, ఏప్రిల్ 20

కరీంనగర్ తాలూకా కొత్తపల్లిలోని బి. బి. జర్దా కార్మికులు 150 మంది ఈ నెల 19 వ తేదీన ఫ్యాక్టరీ యజమాని నుల్లయ్య కార్మికులపై చేస్తున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఒక రోజు హర్తాళ్ చేశారు. ఈ నుల్లయ్య కార్మికులను కొట్టడం, తిట్టడం తగ్గిస్తానని కార్మికులకు హామీ యిచ్చినట్లు చెప్తున్నారు. (ఎ. వి)

ఆంధ్ర నూలుమిల్లు మజ్దూర్ సంఘం

గుంతకల్లులో నిర్మాణం

గుంతకల్లు, ఏప్రిల్ 20

ఆంధ్ర కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు కార్మికులు శ్రీ వి. చిదంబరయ్యగారి అధ్యక్షతన ఇటీవల సమావేశమై "ఆంధ్ర మిల్ మజ్దూర్ సంఘం" అను పేరిట సంఘాన్ని నిర్మించుకున్నారు. శ్రీ బి. వి. ఆర్. రెడ్డిగారు అధ్యక్షులుగ, శ్రీ వి. చిదంబరయ్యఉపాధ్యక్షులుగ, శ్రీ వి. శివారెడ్డి కార్యదర్శిగ సి. రంగయ్య, కె. వి. శ్రీపతిగారలు సహాయకార్యదర్శులుగ శేషాచలపతి కోశాధికారిగ ఎన్నుకున్నారు. (ని. వి)

జగ్గయ్యపేటలో ముడి ఇనుము

పరిశోధనకు ప్రభుత్వ నిర్ణయం

విశాఖపట్టణం, ఏప్రిల్ 21

కృష్ణ జిల్లా జగ్గయ్యపేటలో ముడి ఇనుమును పరిశోధించడానికి ఆంధ్ర ప్రభుత్వం స్కీము మంజూరు చేసింది.

ఈ పరిశోధన ఆంధ్ర యూనివర్సిటీ భూగర్భ శాస్త్ర ఆచార్యుడు శ్రీ మహాదేవన్‌కు అప్పగించబడింది. వీరు, కొంతమంది సీనియర్ విద్యార్థులు ఏప్రిల్, మే నెలలలో పరిశోధనలు సాగిస్తారు. ప్రభుత్వం ఇందుకుగాను 5 వేల రూపాయలు మంజూరు చేసింది.

నాగరాపుగూడెం

పాబాద్ తాలూకా (హైద్రాబాద్ జిల్లా) నాగరాపుగూడెంలో 10 వ తేదీన తాలూకా రైతుసంఘం అధ్యక్షులు శ్రీ కరమ్‌సింగ్ అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభకు రమారమి 500 మంది ప్రజలువచ్చారు.

తాలూకా రైతు సమస్యలపైన, భూమి సమస్యలపైన శ్రీ సింగ్ గారు ఉపన్యసించారు.

తాలూకాలోని సంఘటితపట్టుదలగల రైతులు ప్రభుత్వం వెంటనే పూనుకొని, దాని క్రింద పాగుకాగల 40 గ్రామములోని వేలాది ఎకరాల భూమికి నీరు సరఫరా చేయాలనీ సభలో తీర్మానించారు.

సోలిపేట

పాబాద్ తాలూకా సోలిపేటలో శ్రీ కరమ్‌సింగ్ (తా. రై. సంఘం అధ్యక్షులు) అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో శ్రీ సింగ్ గారు, జిల్లా రైతుసంఘ కార్యకర్త శ్రీ మ. యాదగిరి లక్ష్మీగారు ఉపన్యసించారు. సంగన్‌పల్లి అక్కట్ట మరమ్మతులనుగురించి తీర్మానం చేశారు.

మే దినోత్సవాన్ని జయప్రదంగా జరపండి

ఆంధ్ర కార్మికవర్గానికి రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ విజ్ఞప్తి

విరాళాలు విరివిగా సేకరించాలని సూచన

విజయవాడ, ఏప్రిల్ 23

'మే' దినోత్సవాన్ని ఆంధ్రకార్మికవర్గం పెద్దఎత్తున జరపాలనీ, రాష్ట్ర ట్రేడ్ యూనియన్‌కు విరివిగా విరాళాలు సేకరించవలసిందని కోరుతూ ఆంధ్రరాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యాలయంవారు ఒక విజ్ఞప్తి చేశారు.

విజ్ఞప్తిలో వారిలా తెలిపారు:

ప్రపంచ కార్మిక దినోత్సవమైన 'మేడే' సమీపిస్తోంది. 1884 మే 1 వ తేదీన చికాగో కార్మికులు 8 గంటల పని దినం కొరకు రక్తం స్రవింపచేసి అతి వీరోచితంగా సాగించిన పోరాటం ప్రపంచమందలి వివిధ దేశాలలోని కార్మికోద్యమాలకు వలసదేశ విముక్తి ఉద్యమాలకు పునాదిరైనది. అందువల్లనే నేడు సోషలిస్టు దేశాలు, అటు పురోగమిస్తున్న దేశాలు, పెట్టుబడిదారీ దేశాలలోని, వలస దేశాలలోని అన్ని వర్గాల పీడిత ప్రజానీకం బ్రహ్మాండంగా యీ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నారు.

మనదేశం నేటికీ సామ్రాజ్యవాద దోపిడికి గురి అవుతూనేవుంది. మన దేశం పారిశ్రామికంగా అభివృద్ధి కాకుండా మన ఆర్థిక విధానం వారి గుప్పెట్లోనే పెట్టుకున్నారు. ఇయిన ఏ పిడికిలినుండి మనం విముక్తిచెంది పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ముందుకు సాగవలసియుంది.

శాంతి రక్షణ

అమెరికన్ సామ్రాజ్యవాదులు పాకిస్థాన్‌తో సైనిక సహాయ ఒడంబడికలు చేసుకొని, అటం, హైడ్రోజన్ బాంబులతో మరొక మారణ హోమములో ఆసియా వాసులను ముంచెత్తి ప్రపంచమంతటా తమ పెత్తనాన్ని స్థాపించుకోవాలని కుట్రలు పన్నుతున్నారు. ఇది భారత దేశ స్వతంత్రానికి తీరనిముప్పు. అందువల్ల యీ యుద్ధ ప్లాములను అరికట్టనిమిత్తం, బ్రహ్మాండమైన శాంతి ఉద్యమాన్ని అభివృద్ధి చేయవలసియుంది.

పరిశ్రమాభివృద్ధికి చర్యలు

ప్రజల కొనుగోలుశక్తి పడిపోయిన ఫలితంగా ఆర్థికసంక్షోభంలో చిక్కుకొని అనేక పరిశ్రమలు మూతపడ్డంవల్లనూ రిట్రెంచిమెంటు ఫలితంగానూ, దేశంలో లక్షలాది కార్మికులు నిరుద్యోగులై జీవన్మరణసమస్యలో చిక్కుకొని వున్నారు. ఈ నిరుద్యోగ నిర్మూలనకు, వ్యవసాయ సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రజల కొనుగోలుశక్తి పెంచాలి బ్రిటిష్ పెట్టుబడిదార్ల చేతులనుండి, మన దేశంలోని పరిశ్రమలను ప్రభుత్వం వశం చేసుకోవాలి, మన దేశమందు పుష్కలంగా లభిస్తున్న జల, ఖనిజ సంపదలను వ్యాపార పంటలను ఉపయోగించుకొని పరిశ్రమలను విరివిగా స్థాపించాలి; అంతవరకు పరిశ్రమలను మూసివేయడాన్ని రిట్రెంచిమెంటును నిషేధించి, ఇప్పటికే నిరుద్యోగులయినవారికి నిరుద్యోగభృతిని ప్రభుత్వంనుండి రాబట్టవలసి యున్నది.

ఇలాగే నిత్యజీవితంలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక బాధల నివారణకు, ట్రేడ్ యూనియన్ హక్కుల రక్షణకొరకు తీవ్రపోరాటం సాగించవలసియున్నది.

అందువల్ల యీ మే దినోత్సవం నాడు ఆంధ్ర కార్మికవర్గం, తోటి పీడిత ప్రజాసామాన్యం అంతతోనూ కలిసి తమ హక్కులను ఎలుగెత్తి నాటాలి. సామ్రాజ్యవాదుల సంకర యుద్ధ ప్రయత్నాల నుండి ప్రపంచాన్ని కాపాడి సుస్థిర శాంతిని నెలకొల్పేనిమిత్తం, కార్మికవర్గం ముందుంటుందని ప్రకటించాలి. ఇందునిమిత్తం ఆరోజున బ్రహ్మాండమైన ఊరేగింపులు, బహిరంగ సభలు జరపాలి.

రాష్ట్ర ట్రేడ్‌యూనియన్‌కు విరాళా లివ్వండి !

ఆంధ్రలో కార్మికవర్గానికి నాయకత్వం వహిస్తూ వారి హక్కులకొరకు అహర్నిశలు పోరాడుతున్న ఆంధ్ర రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ నిధికి విరాళాలు వసూలుచేసి పంపాలి. లోగడ ఏలూరు కార్యకర్త సమావేశం యిచ్చిన సలహా నంగీకరించి విరాళాలు పంపగలరని ఆంధ్ర రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు అందరినీ కోరుతున్నారు. (సం)

అమరజీవి శ్రీ బొరుసు మంగన్న తృతీయ స్మారకసభ

దండగర్రలో 3 వేలమంది ప్రజల శ్రద్ధాంజలి

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 20

తాడేపల్లిగూడెం తాలూకా దండగర్ర గ్రామంలో, నాలుగు సంవత్సరాల క్రితం కసాయి కాంగ్రెసు పోలీసు తుపాకులకు గురియైన అమరజీవి శ్రీ బొరుసు మంగన్న గారి తృతీయ స్మారకసభ, ఈ నెల 11 వ తేదీన జరిగింది.

ఉదయం 9 గంటలకు గ్రామంనుండి సమాధివద్దకు స్త్రీ పురుషులతో ఊరేగింపుగా వెళ్ళి సమాధివద్ద శ్రీయాళ్లబండి రంగనాయకులుగారు జండాప్రతిష్ఠాపన చేశారు.

రాత్రి 8 గంటలకు శ్రీ యింటూరి సుబ్బరాజుగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సభకు సుమారు 3 వేల మంది ప్రజలు వచ్చారు.

సభానంతరం తణుకు ప్రజానాట్య మండలివారిచే "రాజధాని రభస" అనే నృత్యనాటిక ప్రదర్శింపబడింది.

బందరు సైంటిఫిక్ కంపెనీ కార్మిక వివాదం

కార్మికశాఖామంత్రికి మెమొరాండం

బందరు, ఏప్రిల్ 23

కార్మికశాఖామంత్రి శ్రీ సంజీవయ్యగారు మొన్న యిచటకు వచ్చిన సందర్భంలో స్థానిక సైంటిఫిక్ కంపెనీ కార్మిక వివాదం గురించి కార్మికసంఘ ప్రతినిధులు ట్రేడ్‌యూనియన్ నాయకులు పార్లమెంటు, అసెంబ్లీ సభ్యులు వారికి ఒక మెమొరాండం సమర్పించారు.

ఈ వివాదం విషయంలో లేబరు కమీషనరు యిచ్చిన సలహా ప్రకారం తొలగింపబడిన పనివారికి 30 వేల రూ॥ యిప్పించాలనీ, లేనిపక్షంలో వివాదాన్ని ట్రిబ్యునల్‌కు పంపాలని మెమొరాండంలో కోరారు.

మెమొరాండంపై సంతకాలు చేసిన వారిలో పార్లమెంటు సభ్యులు శ్రీ కె. ఎల్. నరసింహం, సనకా బుచ్చిరాజు గార్లు - శాసనసభ్యులు శ్రీ జి. రామారావు, వి. రామారావు, పేట రామారావు, చంద్ర రామలింగయ్య, జి. ఆంజనేయులు మొదలైనవారు ఆంధ్రసైంటిఫిక్ కంపెనీ పనివారల సంఘాధ్యక్షులు శ్రీ పామర్తి సుబ్బారావు, ఉపాధ్యక్షులు శ్రీ మోదుమూడి శ్రీహరిరావు, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణగార్లు ఈనారు.

మంత్రి శ్రీ సంజీవయ్యగారు సమస్యను చర్చించి కర్నూలు వెళ్ళగానే రికార్డు పరిశీలించి తగు న్యాయం కలుగజేస్తానని సమాధానం యిచ్చారు.

కరీంనగరం

కరీంనగర్‌లో కాగ్జానగర్లోని యువకులు 16 వ తేదీన కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన సమావేశమయి స్థానిక యువజనసంఘాన్ని నిర్మించుకొన్నారు. ఆ సమావేశంలో పాక్-అమెరికా సైనిక సంధిని నిరసిస్తూ తీర్మానం చేశారు.

విజయవాడ

అబంతా ఆర్టుగ్యాలరీలో కార్యవర్గ సమావేశం 21 వ తేదీ రాత్రి 10 గంటలకు జరిగింది. మారిన సంవత్సరానికి కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

రాజమండ్రి

రాజమండ్రి మున్సిపల్ హైస్కూలు పాత విద్యార్థుల ఆత్మీయ వార్షికోత్సవం శ్రీ కొట్టే సుంకర రామచంద్రరావు ఎమ్. పి. బి. యస్. గారి అధ్యక్షతన 16 వ తేదీని జయప్రదంగా జరిగింది. విద్యార్థుల నాటక ప్రదర్శనాలతో సభ ముగిసింది.

అమరజీవి శ్రీ బొరుసు మంగన్న తృతీయ స్మారకసభ

దండగర్రలో 3 వేలమంది ప్రజల శ్రద్ధాంజలి

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 20

తాడేపల్లిగూడెం తాలూకా దండగర్ర గ్రామంలో, నాలుగు సంవత్సరాల క్రితం కసాయి కాంగ్రెసు పోలీసు తుపాకులకు గురియైన అమరజీవి శ్రీ బొరుసు మంగన్న గారి తృతీయ స్మారకసభ, ఈ నెల 11 వ తేదీన జరిగింది.

ఉదయం 9 గంటలకు గ్రామంనుండి సమాధివద్దకు స్త్రీ పురుషులతో ఊరేగింపుగా వెళ్ళి సమాధివద్ద శ్రీయాళ్లబండి రంగనాయకులుగారు జండాప్రతిష్ఠాపన చేశారు.

రాత్రి 8 గంటలకు శ్రీ యింటూరి సుబ్బరాజుగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సభకు సుమారు 3 వేల మంది ప్రజలు వచ్చారు.

సభానంతరం తణుకు ప్రజానాట్య మండలివారిచే "రాజధాని రభస" అనే నృత్యనాటిక ప్రదర్శింపబడింది.

రేడియో

ఏప్రిల్ 25 ఆదివారం

విజయవాడ : (357.1 మీటర్లలో) ఉదయము :
6-55 స్వాగతము;
7-0 (తె. వా.);
7-15 మద్రాసు వలె;
7-30 మద్రాసు వలె;
8-0 (ఆం. వా);
1-0 మద్రాసు వలె;
1-30 గీత్;
1-40 (హిం. వా);
1-50 (తె. వా.);
4-0 బొమ్మరిల్లు;
5-30 వేణువు;
6-0 గీతావళి;
6-20 భజన్;
6-30 గ్రామసీమ - కూచిపూడి (నాటకం);
7-0 (తె. వా.);
7-15 గ్రామసీమ - కూచిపూడి (నాటకం);
7-30 లయచిత్రము;
7-45 గీతావళి;
8-0 డి. శ్యామల:
9-0 (ఆం. వా);
9-15 'రసమయి' - సాహిత్య కార్యక్రమము;
9-30 సమాప్తి.

మద్రాస్(బి) :(270.4) మీటర్లలో (ఉదయం)
6-55 స్వాగతము
7-0 (తె. వా.);
7-15 ఉదయ సంగీతము;
8-0 (ఆం. వా);
1-0 వాద్యగోష్ఠి
1-30 (ఆం. వా);
1-40 గానమంజరి;
1-50 (తె. వా.);
2-15 ఆటవిడుపు;
4-0 గీతమాలిక;
6-15 బంత్రగానం;
6-30 గ్రామసీమ - కూచిపూడి (నాటకం);
7-0 (తె. వా.);
7-15 గ్రామసీమ - కూచిపూడి (నాటకం);
7-30 సంధ్యాగానం;
9-0 (ఆం. వా.);
9-15 'రసమయి'కథానిక
10-15 వేణువు;
10-30 సమాప్తి.

హైద్రాబాద్ :(411.0) మీటర్లలో) ఉదయము
6-55 సుప్రభాత్;
7-0 (తె. వా.);
7-45 ఆధ్యాత్మిక చింతన;
7-45 గీత్;
8-0 (ఆం. వా.);
8-15 (హిం. వా);
8-30 బెంగాలీబాయ;
9-0 ఆవోలిచ్చో;
12-30 మిలేజులేగానే;
12-50 (మ. వా);
1-30 ఆరాధన;
1-50 (తె. వా);
6-0 మ. కార్యక్రమం;
6-30 తుమ్రీ;
6-45 గ్రామసీమ - కోయపల్లె, హాస్యరచన;
7-0 (తె. వా.);
7-15 గ్రామసీమ;
7-45 (క. వా);
8-0 గీతావళి;
9-0 (ఆం. వా.):
9-15 (ఉ. వా.);
9-30 జి. లక్ష్మయ్య:తన్లు
9-45 భజన్;
10-30 సమాప్తి.

రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ 5 వ మహాసభ సన్నాహాలు

ప్రజాస్వామ్యదేశాలనుంచి ప్రదర్శనకై చిత్రపటాల బహూకరణ

నెల్లూరు, ఏప్రిల్ 22

నెల్లూరులో మేనెల 3, 4, 5 తేదీలలో జరుగబోతున్న రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ మహాసభలో ప్రదర్శించటలదేనిమిత్తం ప్రపంచంలోని వివిధదేశాల నుండి విద్యా విధానానికి, శాంతి ఉద్యమానికి, ఉపాధ్యాయులకు సంబంధించిన చిత్రపటాలు, ఆల్బములు మహాసభ ఎగ్జిబిషన్‌కు పంపించబడ్డాయి.

నర్సరీ పాఠశాలల్లో ఆట పాటల్లో హాయిగా, అల్లరు ముద్దుగా కేరింతలు కొడుతూ కాలాన్ని గడిపే పిల్లల జీవితాలు, మంచి మంచిరంగురంగుల దుస్తులతో యెంతో బలీయముగానుండి తల్లి తండ్రులకు ముచ్చటకొల్పుతూ, రివ్వు రివ్వున పాఠశాలలకు పరుగిడే విద్యార్థుల జీవితాలను తెలియజేసే చిత్రాలు యెంతో ఆకర్షణీయముగా వున్నాయి.

ఈ చిత్రాలలో, హిరోషిమాపై అమెరికావారు ఆటం బాంబులను ప్రయోగించినపుడు గుండె లవిసి కెవ్వున కేకవేసి తన పాపాయిని హృదయానికి హత్తుకొని వత్తిగా శూన్యములోనికి చూస్తున్న మాతృమూర్తి చిత్రం హృదయాన్ని కదిలిస్తుంది.

మహాసభ ఎగ్జిబిషనుకు రాష్ట్ర వ్యాపితముగా వస్తువులు పంపుతామని ఇచ్చటనున్న రాష్ట్రసంఘ కార్యాలయానికి ఉత్తరాలు వస్తున్నాయి. నెల్లూరు పట్టణంలో కార్డు బోర్డుతో కదలి పనిచేసే ఫ్యెయింజను, ఎగిరే విమానాలు, నడిచే మోటార్లు, రైళ్లు, దున్నే ట్రాక్టర్లు తయారుచేసి ప్రదర్శించుటకు సంసిద్ధపడుతున్నారు. రాష్ట్ర వ్యాపితంగా వచ్చే వార్తలను బట్టి, వస్తు, వైజ్ఞానికప్రదర్శనాలుఉన్నత స్థాయిలో ఏర్పాటు చేయబడతాయని ఆశింపబడుతూంది.

అటు చిత్తూరునుండి యిటు శ్రీకాకుళం వరకు ఉపాధ్యాయులు మహాసభకు తరలివస్తున్నట్లు అందుకు కావలసిన రైల్వే కన్‌సెషన్ ఫారాలు వెంటనే పంపాలని వ్రాస్తున్నారు. ఇంతవరకు యెట్టి ఉద్యమము లేని చిత్తూరుజిల్లా శ్రీకాకుళంజిల్లాల ఉపాధ్యాయులలో కదలిక వచ్చింది. సత్యర్వో పుస్తకాలు పంపవలసిందని ఉత్సాహంతో ఉత్తరాలు వ్రాస్తున్నారు. మహాసభకు వస్తువులు పంపవలసియున్నారు. చిత్తూరు జిల్లాలోని ఒక్క పుత్తూరు సంటరునుండే 25 మంది టీచర్లు బయలుదేరుతున్నట్లు ఆ సెంటరు కార్యదర్శినుండి వర్తమానము వచ్చింది. అనంతపురం జిల్లానుండియు ప్రతికూలతే 40 మంది ఉపాధ్యాయులు కన్‌సెషన్ ఉత్తరువులు సంపాదించుకొన్నట్లుగా తెలియవచ్చింది. కడప జిల్లానుండి 50 మంది ప్రతినిధులు మహాసభకు హాజరు కావలనని ఆ జిల్లా సంఘము వ్రాసింది. అన్ని మిగిలిన జిల్లాలనుండి పంపవలసిన సంఖ్యలో ప్రతినిధులు, ప్రేక్షకులు, మహాసభకు హాజరు కావలనని ఆశింపబడుతున్నది.

విజయవాడ విశేషాలు

సదరన్ రైల్వే పోర్టర్ వార్షిక మహాసభ

మే 1, 2 తేదీలలో

విజయవాడలో

విజయవాడ, ఏప్రిల్ 23

సదరన్ రైల్వే లైన్సుపోర్టర్ల 4 వ వార్షిక మహాసభలు మేనెల 1, 2 తేదీలలో విజయవాడలో జరుగుతాయి. మహాసభకు రాష్ట్ర ట్రేడ్ యూనియన్ నాయకులు, పార్లమెంటు సభ్యులు శ్రీ కె. ఎల్. నరసింహంగా రధ్యక్షతవహించుతారు. జాతీయ ట్రేడ్ యూనియన్ ఆర్గనైజరు శ్రీ బి. జి. ఎ. నరసింహారావు, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సభ్యులు శ్రీ ఇటూరి కోటేశ్వరరావు, శ్రీమతి తెమ్మిన పోతరాజు ఎం. ఎల్. ఎ. సదరన్ రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచి కార్యదర్శి శ్రీ యం. రహంతుల్లాగార్లు తదితరులు సభలకు వస్తానని ఆహ్వానసంఘవారు తెలుపుతున్నారు.

శ్రీ యలమంచిలి వెంకటేశ్వరరావుగారి స్మారక సభ

ఉప్పలూరు, ఏప్రిల్ 21

మృతిపొందిన యలమంచిలి వెంకటేశ్వరరావుగారి స్మారక దినోత్సవం ఇక్కడ 19 వ తేదీ రాత్రి జరిగింది. వెంకటేశ్వరరావుగారి పేరిట నిర్మించబడ్డ ప్రభ గ్రామంలో ఊరేగించబడ్డది.

ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభలో కృష్ణాజిల్లా మహిళాసంఘ కార్యదర్శిని శ్రీమతి నాగళ్ళ రాజేశ్వరమ్మగారు అమరవీరుడు వెంకటేశ్వరరావుగారు ఏ ఆశయాల కొరకు ప్రాణాలర్పించిందీ వివరించారు. కృష్ణాజిల్లా కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ కొండపల్లి సీతారామయ్యగారు, వెంకటేశ్వరరావుగారిని పొట్టన పెట్టుకున్న కాంగ్రెసు ప్రభుత్వ రాజకీయ విధానాలను బట్టబయలు చేశారు.

ఆంధ్ర ప్రభుత్వం తలపెట్టిన కొత్త పన్నులను విధించకుండా, బడ్జెటు లోటును భర్తీచేయడానికి కమ్యూనిస్టు పార్టీ చేసిన సూచనలను వివరించారు. తదుపరి విజయవాడతాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ అన్నె చలపతిరావుగారు ప్రాజెక్టుల విషయంలో కమ్యూనిస్టుపార్టీ వైఖరిని వివరించారు.

వెంకటేశ్వరరావుగారి కుటుంబానికి శ్రీ లోయికనక బసవరావుగారు బట్టలు యిచ్చారు. గ్రామ కమ్యూనిస్టుకమిటీవారు రూ 50/- లు యిచ్చారు.

వెస్టిండియా కాఫీ

కాఫీ అండ్ మిలటరీ బాజాసహితులే

మెయిన్ రోడ్, గుంటూరు.

విజయవాడ మునిసిపాలిటీ

ఈ దిగువ పనులకై నిర్ణీతములైన పత్రాలమీద సీలువేసిన టెండర్లు 1954 మేనెల 6 వ తేదీ 4 గంటల వరకు దిగువ సంతకందారుకు చేరునట్లు పంపాలి. ఆ టెండర్లు మునిసిపల్ ఆఫీసులో ఆ రోజున నం. 4-30 లకు విప్పబడును. ఏ టెండరు నైనా స్వీకరించడానికి, ఏ ఒకదానిని గాని, అన్నిటినీ గాని త్రోసిపుచ్చడానికి కౌన్సిలుకు అధికారం వుంది. దానికి కారణాలేమీ చెప్పనక్

కర్నూలులో నీటి సప్లయి

కొత్త అంచనాకు ప్రభుత్వామోదం

కర్నూలు, ఏప్రిల్ 22

కర్నూలునగర నీటి సరఫరా అభివృద్ధి స్కీముకు కొత్తగా అంచనా వేయబడిన ఖర్చు 2,40,000 రూపాయలకు ఆంధ్రప్రభుత్వం సమ్మతించినట్లు తెలుస్తున్నది. ఈ అంచనా పాత అంచనాకంటె 20 వేలు హెచ్చు.

ఈ స్కీము 15 రోజులలో పూర్తి అవుతుంది. తర్వాత నీటి సప్లయి అన్ని కాలాలలో వుంటుంది.

ప్రధాన ప్రకటన

జీవిత బీమా సంఘ కార్యవర్గంవారి నిర్ణయం మేరకు యావజ్జీవ తనఖా పాలసీల వాయిదా రుసుములలో అవసరమైన హెచ్చింపులను ప్రకటించు తున్నాము.

జీవితాంతం వరకు వాయిదా రుసుములు చెల్లించవలసిన యావజ్జీవిత పట్టా, యావజ్జీవితి మితివాయిదా పట్టా, ప్రత్యేక యావజ్జీవిత పట్టా, పిల్లల డిఫర్డ్ యావజ్జీవిత మితివాయిదా పట్టా, పూర్తిరక్షణ కలుగజేయు యావజ్జీవిత పట్టా, మార్చుకోవీలయిన (కన్‌వర్టిబుల్) యావజ్జీవిత పట్టా స్కీములకు ఈ హెచ్చింపులు చేయబడ్డాయి. ఇవి 1954 ఏప్రిల్ 29 నుంచి అమలులోనికి వస్తాయి.

పైన చెప్పిన జీవిత బీమా ప్రణాళికలకు సంబంధించిన ప్రతిపాదనలు సర్వసంపూర్ణంగా మొదటి ప్రీమియమ్‌తోపాటు ఏప్రిల్ 27 న గాని, ఆలోపునగాని, కంపెనీ ప్రధాన కార్యాలయానికి చేరునట్లు పంపినట్లయితే, ఇప్పుడున్న తక్కువ రేటు వాయిదా రుసుము సౌకర్యాలు లభించగలవు.

ఈ మార్పులు పైన చెప్పిన స్కీములకు మాత్రమే వర్తిస్తాయి

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ ఎస్యూరెన్సుకంపెనీ లిమిటెడ్

ఓరియంటల్ బిల్డింగ్స్, బొంబాయి-1

[ఇండియాలోను, ప్రాచ్య దేశాలన్నింటా శాఖలున్నాయి]

బజారు ధరలు

విజయవాడ, ఏప్రిల్ 23

(మధ్యాహ్నం గ.1-0)

బంగారం ధరలు

	రు.	అ.	పై
మేలిమి : పాట్లా	93	8	0
మూసా	93	0	0
సవరను	62	4	0
కెండి : 100 తులములు	174	0	0
1 తులము	1	12	0

ధాన్యం ధరలు

24 సెంబరు	23/-	23	8	0
కంకసన్నాలు		21	0	0
12 సెంబరు		20	12	0
అక్కుర్థు		20	8	0
కుసువ		20	4	0
కొణామణి		20	4	0

బియ్యం ధరలు

24 సెంబరు		55	0	0
కంకసన్నాలు	50/-	49	8	0
12 సెంబరు		45	8	0
అక్కుర్థు		45	0	0
కుసువ		45	0	0
కొణామణి		45	0	0

అపరాల ధరలు

మినుములు	47	12	0
కందులు	25	8	0
నల్లపెసలు (మాగాని)	35	0	0
పచ్చపెసలు 230 పౌ॥	35	4	0
పచ్చపెసలు (పెట్టవి)	37	0	0
శెనగలు శేవాళీ	38	0	0
,, పంజాబు	37	0	0
ధనియాలు 90 పౌనులు	27	0	0
ఉలవలు	30	0	0
ఆముదాలు	32	0	0
పంచదార (ఉయ్యూరు)	92	8	0
బెల్లం మణుగు	5 12 0	6	0
మిర్చి శేవాళీ మణుగు	24/-	25	0
మిర్చి నైజాము	18/-	19	0
శుశేవగపప్పు 177 పౌనులు	6	0	0
,, నూనె మణుగు	15	9	0
,, కేక్ 160 పౌనులు	16	4	0
,, మడ్డిపిండి 160 ,,	18	0	0
కొబ్బరినూనె డబ్బా	31	0	0
పసుపు పుట్టి	208	0	0
సంచులు 100	105	0	0
నీరుఉల్లిపాయలు మ॥	1	6	0
వెల్లుల్లి మణుగు	6 8 0	6	8

ధనికులపై పన్నుల హెచ్చింపుకు వ్యతిరేకత

అర్థికబిల్లుపై చర్చకు దేశ్‌ముఖ్ జవాబు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

కొత్త పన్నుల విషయంలో ఆర్థికమంత్రి దేశముఖ్ నేడు కొన్ని స్వల్ప సులువుబాట్లకు అంగీకరించిన తర్వాత ప్రజాసభ ఆర్థికబిల్లును ఆమోదించింది.

పీటి ప్రకారం, ఏ ఫ్యాక్టరీగాని, 100 టన్నులలోపు లాంప్రీ సబ్బుగాని, 50 టన్నులలోపు టాయిలట్ సబ్బుగాని తయారుచేస్తే, దానిపై ఎక్సయిజ్ సుంకం వుండదు. ఇదివరలో ప్రకటించినట్లు ఏ ఫ్యాక్టరీలోనైనా మొదటి 125 టన్నుల లాంప్రీ సబ్బుకు మొదటి 25 టన్నుల టాయిలట్ సబ్బుకు కూడా సుంకం వుండదు.

పవర్‌తో నడిచే పాడరక్షల ఫ్యాక్టరీలలో 49 మందికంటె ఎక్కువ కార్మికులు లేకుండా, రెండు హార్స్‌పవర్‌కు మించి ఉపయోగించకుండా వుంటే ఎక్సయిజ్ సుంకం వుండదు.

వక్కలపై దిగుమతి సుంకం పౌనుకు రూ 1-1-3 నుంచి 1-0-6 కు తగ్గించబడింది.

నేడు ఆర్థిక బిల్లుపై క్లాజువారీ చర్చ కొనసాగినప్పుడు శ్రీ ఠాకూర్‌దాస్ భార్గవా (కాంగ్రెస్ - పంజాబ్) ఒక సవరణ ప్రతిపాదిస్తూ, హిందూ అవిభక్త కుటుంబాల ఆదాయంపై సూపర్‌టాక్సు మినహాయింపు పరిమితి 25 వేల రూపాయలనుండి 50 వేల రూపాయలకు పెంచాలని కోరారు.

ఆర్థికమంత్రి జవాబు చెబుతూ, సవరణను అంగీకరించ జాలనన్నారు. పన్నుల విచారణసంఘం నివేదికకోసం ఎదురుచూడడం మంచిదన్నారు. సవరణ వీగిపోయింది.

ఆర్థికమంత్రి కొత్త పన్నులలో కలిగించిన సులువుబాట్లు పొందుపరుస్తూ పెట్టిన సవరణలను సభవారు ఆమోదించారు.

క్లాజువారీ చర్చలో కొందరు సభ్యులు సున్నిత, మధ్యరకం, ముతక బట్టలపై ఎక్సయిజ్ సుంకం తగ్గించడమా, రద్దుచేయడమో జరగాలన్నారు. దేశముఖ్ జవాబుచెబుతూ, గత ఆర్థిక సంవత్సరంలోబట్టలపైఎక్సయిజ్ సుంకం, సెస్సు కలిపి, 16 కోట్ల 50 లక్షలకు మించిందని, దానిని తాను విడనాడలేనని చెప్పారు.

మధ్య రకం, ముతక గుడ్డలపై ఎక్సయిజ్ సుంకం తగ్గించాలనే సవరణ అత్యధిక మెజారిటీతో త్రోసిపుచ్చబడింది.

బిల్లు మూడవ పఠనం సందర్భంలో శ్రీ యన్. వి. గాడ్గిల్ (కాంగ్రెసు) మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధన తర్వాత ధనిక వర్గాలకే ఎక్కువ సౌకర్యాలు కలగినవన్నారు. సంపదలో వ్యత్యాసాలు తీసివేయాలని రాజ్యాంగం చెబుతున్నదంటూ, ధనిక వర్గాన్ని తుడిచిపెట్టడానికి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇందుకు ధైర్యంగా వ్యవహరించడం అవసరమన్నారు.

శ్రీ క. కె. బాసు (కమ్యూనిస్టు - బెంగాల్) ఈ సంవత్సరం పన్నుల భారమంతా బీదవారిపైనే పడిందన్నారు.

శ్రీ ఛోయిత్‌రామ్‌గిద్వానీ (ప్ర.సో- బొంబాయి) మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థికపరిశోధన చేసుకోవాలన్నారు. స్వాతంత్ర్యం ముందు 9 మంది ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్లుండగా, నేడు 43 గురు మంత్రులు, డెప్యూటీ మంత్రులు, పార్లమెంటరీ కార్యదర్శులు వున్నారన్నారు.

చర్చకు ఆర్థికమంత్రి దేశముఖ్ సమాధానం చెబుతూ, పంచవర్ష ప్రణాళిక అమలులోకి వచ్చినప్పటినుంచీ ప్రభుత్వ కార్యకలాపాలు హెచ్చినవని, అందువలన ఎక్కువమంత్రులున్నారని పేర్కొన్నారు. కొన్నిచోట్ల అవసరానికి మించి ఉద్యోగులుండవచ్చునని ఈ సమస్యలను ప్రభుత్వం ఎల్లవుడూ పరిశీలిస్తూనే వుంటుందని అన్నారు.

పన్నులవిషయం ప్రస్తావిస్తూ, కొత్త పన్నులను అంగీకరించాలని సభవారిని కోరడం తనకు సంతోషకరం కాదన్నారు. త్వరలోనే పన్నుల విచారణ సంఘం నివేదిక తెమరు అందుతుందన్నారు.

"ధనవంతులను వదలిపెట్టాలనే ఉద్దేశ్యం మాకు లేదు. అసలు విషయమేమిటంటే, ప్రస్తుత పరిస్థితిలో మనం త్వరపడి చర్యలు తీసుకుంటే, అవి గుడ్డిలోలాలు కలిగించవచ్చు. మనం దేశం వ్యవహారాలను సరిగా నిర్వహించలేకపోతే, మనం ఎవరికి సహాయపడలేకపోతాము" అన్నారు.

తిరుపతి దేవస్థానం ధర్మకర్తలబోర్డు

కొత్త సభ్యులతో త్వరలో ఏర్పాటు

కర్నూలు, ఏప్రిల్ 22

తిరుమలై - తిరుపతి దేవస్థానానికి ఆంధ్ర ప్రభుత్వం త్వరలో కొత్త ధర్మకర్తల బోర్డును నెలకొల్పుతుంది. నిన్న మద్రాసు హిందూ దేవాలయాల చట్టం (ఆంధ్ర సవరణ) అమలులోకి వచ్చిన తర్వాతి ప్రస్తుత బోర్డు రద్దయిపోయింది.

కొత్తగా ఏర్పరచే దేవస్థానం బోర్డులో 11 మంది సభ్యులుంటారు. వీరిలో ముగ్గురు ఆంధ్ర శాసనసభ్యులుంటారు. ఒక స్థానం హరిజనులకు కేటాయించబడుతుంది. బోర్డు నిర్మాణం త్వరతో పూర్తి అవుతుందని ఆర్థిక మంత్రి తెన్నేటి విశ్వనాథంగారు నేడు తెలియజేశారు.

తిరుపతి యూనివర్సిటీ బిల్లు

త్వరలో ప్రచురణ

కర్నూలు, ఏప్రిల్ 22

తిరుపతి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం బిల్లు రేపు అంతిమ స్వరూపం తీసుకుంటుందని ఆంధ్ర ఆర్థిక మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు నేడు తెలిపారు. అది కొద్ది రోజులలో ప్రకటించబడుతుందన్నారు.

తిరుపతి దేవస్థానం కమిషనర్ శ్రీ అన్నారావుగారితో, యూనివర్సిటీ స్థాపనకు ప్రత్యేకాధికారి శ్రీ రంగధామ రావుగారితో బిల్లు అంశాలపై నేటి మధ్యాహ్నం విశ్వనాథంగారు సమాలోచనలు జరిపారు.

సెక్రటేరియట్ ఉద్యోగులకు ఇళ్లు

మే 6కు 100 తయారవుతాయట

కర్నూలు, ఏప్రిల్ 22

కర్నూలులో సెక్రటేరియట్ ఉద్యోగులకు, సెక్రటేరియట్ కార్యాలయాలకు ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు నిర్మించేందుకు భూమిని స్వాధీనం చేసుకోడానికి ఆంధ్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక డిప్యూటీ కలెక్టరును నియమించుతున్నది. ఆ దోని రవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ఈ పదవికి నియమించబడతారు.

సెక్రటేరియట్ ఉద్యోగులకు నూరు ఇళ్ళు 6, 7 తేదీలలో తయారవుతాయని తెలుస్తున్నది. ఈ ఇళ్ళన్నీ "బి" క్యాంపులోనే వుంటాయి.

నిర్మాణంలోనున్న గృహాలను నిన్న శ్రీ సంజీవరెడ్డి, శ్రీ విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డిగారలు పరిశీలించారు.

మద్రాసు ప్రత్యేక సాయుధ పోలీసు దళానికి చెందిన ఒక కానిస్టేబుల్ తుపాకితో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

వాల్తేరులో ఆంధ్ర అసెంబ్లీ సమావేశం

ప్రధాన ప్రోద్యోగుల ఆందోళన : అసంతృప్తి

కర్నూలు, ఏప్రిల్ 22

ఆంధ్ర శాసనసభ సమావేశం యీసారి వాల్తేరులో జరపడంపట్ల ప్రభుత్వోద్యోగులు తీవ్రమైన అసంతృప్తి వెలిబుచ్చుతున్నారు.

కర్నూలులోగా గుమాస్తాలకు సరిగ్గాని గృహవసతి యేర్పాటు చేయకపోవడం వలన కొందరు ఉద్యోగులు తమ కుటుంబాలను నేటికీ మద్రాసులోనే వుంచారు. అందువలన వారు రెండు కుటుంబాలను పోషించవలసి రావడంతో యిబ్బడి ఖర్చులకు గురియౌతున్నారు.

ఇకపోతే యిక్కడకు కుటుంబాలు తెచ్చినవారు ఇప్పుడు అసెంబ్లీసమావేశానికి వాల్తేరు వెళ్ళాలంటే కుటుంబాలను కర్నూలులో వదలి వెళ్ళవలసి వస్తోంది. ఖర్చులుకూడా అదనంగా వుంటాయి. పీటిని భరించలేమని గుమాస్తాలు సూపరింటెండెంటులు అంటున్నారు.

ఇక పరిపాలనా నిర్వహణ కూడా యిందువలన కుంటుపడుతుందని ప్రభుత్వోద్యోగుల అభిప్రాయం. పరిపాలనాయంత్రం సగం కర్నూలులోను, సగం విశాఖలోను, సెలకొల్పవలసివుంటుందనీ, యీరెండు పట్టణాల మధ్యవున్న దూరాభారంవల్ల ఉత్తర ప్రత్యుత్తరాలు వారం రోజుల వరకు చేరవనీ, అందువలన పరిపాలనా నిర్వహణ దెబ్బతింటుందనీ ఒక సీనియర్ ప్రభుత్వోద్యోగి "విశాలాంధ్ర" విలేఖరితో అన్నారు.

ఆంధ్ర అసెంబ్లీ మూడు వారాల పాటు జరుగుతుందనీ, యిందుకు అదనంగా కనీసం 60, 70 వేల వరకు ఖర్చు అవుతుందనీ అభిజ్ఞులంటున్నారు. (వి.బి)

భారత ప్రభుత్వానికి బ్రిటిష్ కంపెనీ 'టోపీ'

రాజ్యసభలో బయటపడిన రహస్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

ఒకేవ్యక్తిగల ఒక దొంగ బ్రిటిష్ కంపెనీ లండన్‌లో ఒక భవనాన్ని అమ్ముతానని చెప్పి బ్రిటన్‌లోని భారత హైకమీషనర్ వద్ద 17000 పౌనులను అడ్వాన్సుగా తీసుకొని మరల కంటికి కనపడకుండా అదృశ్యమైన విచిత్ర కథ ఈవేళ రాజ్యసభలో బయటపడింది.

అప్రోప్రియేషన్ బిల్లుపై సభలో చర్చ జరుగుతున్న సందర్భంలో భారత దేశద్రవ్యం ఏ విధంగా దుర్వినియోగపడుతున్నదో చూపెట్టేందుకు డాక్టర్ కుంజ్రూ ఈ విచిత్రగాథను ఉదహరించగా ప్రభుత్వం తరఫున విదేశాంగ వ్యవహారాల కార్యదర్శి శ్రీమతి లక్ష్మీ మీనన్ కథను పొప్పుకొక తప్పింపకారు.

అప్రోప్రియేషన్ బిల్లు నేడు చర్చ తిరిగి కొనసాగినప్పుడు శ్రీ ఆర్. పి. సిన్హా (ప్ర. సో. బీహార్) మాట్లాడుతూ కుటీరపరిశ్రమలకు, తదితర చిన్న పరిశ్రమలకు ఒక ప్రత్యేక మంత్రి ఉండాలని సూచించారు. ప్రొఫెసర్ ఎ ఆర్. వాడియా (నామినేటెడ్) ప్రసంగిస్తూ దేశంలోని విశ్వవిద్యాలయాలన్నీ కేంద్ర ప్రభుత్వ ఆధిపత్యాన ఉంచాలన్నారు. ప్రాంతీయ భాషానే యూనివర్సిటీలలో బోధనాభాషగా ప్రవేశపెట్టిన పక్షంలో ఇప్పటి వరకూ సాధించుకొన్న విజ్ఞానంనహీరం కోల్పోవలమని ఆయనన్నారు.

సింహళంలో భారతీయులు

డాక్టర్ కుంజ్రూ (స్వతంత్ర - యు. పి.) ప్రసంగిస్తూ భారతీయులకు గుర్తింపు సర్టిఫికెట్లను జారీచేయడం ఇంక మానివేయాలని సింహళ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం సింహళంలోనూ, ఇండియాలోను ఉన్న భారతీయులను ఆందోళన పరుస్తున్నదన్నారు. ఈ విషయమై ఆగ్నేయాసియా ప్రధానుల సమావేశ సమయంలో ప్రధాని నెహ్రూ సింహళ ప్రధానితో చర్చించాలని కోరారు.

ఆ తరువాత డాక్టర్ కుంజ్రూ లండన్‌లో భారత హైకమిషనర్ భవనం కొనడానికి మోసపోయి అడ్వాన్సుగా చెల్లించిన 17000 పౌనులను తిరిగి రాబట్టడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలను తీసుకొన్నదని ప్రశ్నించారు. జాతీయ రక్షణ దళాన్ని విస్తరింపజేయాలన్న ప్రభుత్వ వాంఛ నెరవేరాలంటే ఖర్చులు ఎక్కువభాగం కేంద్ర ప్రభుత్వం భరించడానికి సిద్ధంగా ఉండాలని కోరారు.

విద్యా మంత్రిత్వశాఖ పార్లమెంటరీ కార్యదర్శి డాక్టర్ కె. యల్. శ్రీమాలీ చర్చలో జోక్యం కలిగించుకొని మాట్లాడుతూ విద్యాశాఖ ఏమీచేయడం లేదని నివర్తించడం సబబుకాదన్నారు. యూనివర్సిటీకమిషన్ సిఫారుపుతో యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పరచిందనీ అంతేగాక దానినిస్వతంత్ర సంస్థగాకూడా చేసిందని చెప్పారు. విద్యారంగంలో కేంద్రానికుగల హక్కులు చాల పరిమితంగా ఉన్నాయనికూడా ఈ సందర్భంలో అయన ఉదహరించారు.

క్రైస్తవ మతగురువుల కార్యకలాపాలు

అక్బర్ అలీఖాన్ (కాంగ్రెసు - హైద్రాబాద్) మాట్లాడుతూ తుంగభద్ర ప్రాజెక్టు అభివృద్ధికి ఎక్కువ డబ్బు కేటాయించాలని కోరారు.

శ్రీ పి. యస్ రాజగోపాలనాయుడు (స్వతంత్ర-మద్రాసు) వ్యవసాయదారుల అవసరాలకు తగిన విధంగా రుణ సౌకర్యాలను కల్పించడంలేదని విమర్శించారు.

శ్రీ యన్. సి. శేఖర్ (కమ్యూనిస్టు-కేరళ) మాట్లాడుతూ తన రాష్ట్రములో నిరుద్యోగ సమస్యను కొంతవరకు పరిష్కరించేందుకు కొబ్బరి సీమ పరిశ్రమాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. దేశంలో అమెరికన్ క్రైస్తవ మత గురువుల కార్యకలాపాలను ప్రభుత్వం ఒక కంటకనిపెడుతూ ఉండాలని హెచ్చరిక చేశారు.

ఆ తరువాత విదేశాంగ వ్యవహారాల కార్యదర్శి శ్రీమతి లక్ష్మీ మీనన్ మాట్లాడుతూ డాక్టర్ కుంజ్రూ చెప్పిన కథ నిజమేనన్నారు. అయితే అతికట్టం మీద 1025 పౌనులు తిరిగి రాబట్టామని తెలిపారు.

ప్రభుత్వం తన విదేశాంగవిధానంలో స్థైర్యంతో ముందుకు వెళ్ళడానికి బదులు ఇంకా వెనకాముందులు చూస్తున్నదన్న శ్రీ భూపేషగుప్త రేపటితో ముగుస్తుంది.

విమర్శను గురించి శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రస్తావించి అలాంటిదేమీ లేదన్నారు. దానికి రుజువు ప్రభుత్వ విదేశాంగవిధానాన్ని హృదయపూర్వకంగా కమ్యూనిస్టుపార్టీ బలపరచడమేనన్నారు. అయితే సభ్యులు వాంఛించేవిధంగా తాము ఒక కూటమిలో చేరడంగాని, లేక ప్రోత్సాహపరచడంగాని ఉండదన్నారు.

రక్షణశాఖా ఉపమంత్రి సర్దార్ సూర్యాత్ సింగ్ మజితియా మాట్లాడుతూ మనదేశరక్షణ ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు.

అప్రోప్రియేషన్ బిల్లుపై చర్చ మధ్యలో నిలుపుదల చేయబడింది.

దక్షిణాసియా ప్రధానుల సభ

సన్నాహాలు

కొలంబో, ఏప్రిల్ 22

దక్షిణాసియా ప్రధాన మంత్రుల సభకు పాకిస్తాన్ ప్రధాని మహమ్మదాలీ ఇదివరకే వచ్చేవారిలో మొదటివారు కావచ్చునని తెలుస్తోంది. ఈ సభ ఈ నెల 28 వ తేదీనుండి ప్రారంభమవుతుంది. మహమ్మదాలీ 26 వ తేదీన కరాచీనుండి బయలుదేరుతాడు. త్రోవలో బొంబాయి విమానాశ్రయంలో కొలవెంసేపువుండవచ్చు.

ఇండియా, ఇండోనీసియా, బర్మా ప్రధానులు మరుసటి దినం వస్తారు. మే 3 వ తేదీ వరకు భారత ప్రధాని నెహ్రూ సింహళంలో వుండవచ్చునని తెలుస్తోంది.

దక్షిణాసియా ప్రధానులసభ 28, 29, 30 వ తేదీలలో జరుగుతుంది. మే 1 వ తేదీన ప్రధాన మంత్రులందరికీ బహిరంగ సభలో సన్మానం జరుగుతుంది.

ఆయా దేశాల రాయబార కార్యాలయాలు వేర్వేరుగా వారికి సన్మానాలు చేస్తాయి.

సింహళ విదేశాంగ కార్యాలయ కార్యదర్శి ప్రధానికి ఈసభలో చర్చించవలసిన విషయాలను సమర్పించినట్లు తెలుస్తోంది. దక్షిణాసియా ప్రధానులు చేసే ఒక ప్రకటన ముసాయిదాను కూడా ఈయన తయారుచేసినట్లు తెలుస్తోంది.

దురాక్రమణను వ్యతిరేకించుకూ, ఇతరుల జోక్యాన్ని నిరసించుతూ ఈ ప్రకటన ఉండగలదట. పరస్పర ఆర్థిక సహకారాన్ని కోరుతూకూడా ఈ ప్రకటన వుంటుందని తెలుస్తోంది.

కాశ్మీర్ సమస్యపై యుద్ధానికి సిద్ధమట

పాక్ మాజీమంత్రి ప్రలాపాలు

కరాచీ, ఏప్రిల్ 22

"కాశ్మీర్ సమస్యపై యుద్ధమే తప్పనిసరయితే, యుద్ధం చేద్దాం. పవిత్ర ధర్మం కాలట్టి మనమే జయిస్తాం." అని పాకిస్తాన్ మాజీ పారిశ్రామిక మంత్రి అబ్దుల్‌రాబ్ నిస్తార్ నేడు రాజ్యాంగసభలో అన్నాడు.

అబ్దుల్ నిస్తార్ పాకిస్తాన్ పంజాబ్ మాజీగవర్నర్‌కూడా. ముస్లిలీగ్ కార్యకర్తసభ్యుడు కూడాను.

సోమవారం పాక్ ప్రధాని ప్రారంభించిన కాశ్మీర్ సమస్యపై చర్చలో పాల్గొంటూ అబ్దుల్ నిస్తార్ ఇంకా ఇలా అన్నాడు.

"భారతదేశంతో శాంతియుత ప్రయత్నాలన్నీ విఫలం అయితే, దురాక్రమణదారులవలెగాక దేశ రక్షకులుగా మనం యుద్ధం చేద్దాం. యుద్ధంలో ఓడిపోతే గౌరవప్రదంగానే ఓడిపోదాం."

పాక్ విదేశాంగమంత్రి జఫ్రుల్లా ఖాన్ నిస్తార్‌తో ఏకీభవించుతున్నానని అయితే కొంచెం తరతమభేదం మాత్రమేనని అన్నాడు.

ఒక గంటసేపు సాగించిన తన ఉపన్యాసంలో నిస్తార్ నెహ్రూను నిందించాడు.

"నెహ్రూ తలకాయ బలిసింది. వుత్త బుకాయింపువ్యక్తి. సంతృప్తిపరచే విధానంద్వారా నెహ్రూకు బుద్ధి వచ్చేటట్లు చేయలేము. క్రమక్రమంగా నెహ్రూ కాశ్మీర్‌లో తన పరిస్థితిని బలపరచుకొంటున్నాడు." అని నిస్తార్ అన్నాడు.

అట్లాంటిక్ కూటమిలో సోవియట్ ప్రవేశ సమస్య

పాశ్చాత్య దేశాల జవాబుకు కూటమి మద్దతు

పారిస్, ఏప్రిల్ 22

ఉత్తర అట్లాంటిక్ కూటమిలో చేరడానికి సోవియటు పెట్టినదరఖాస్తును త్రోసివేస్తూ పాశ్చాత్యరాజ్యాలుపంపిన జవాబుకు అట్లాంటిక్ కౌన్సిల్ నేడు తన ఆమోదాన్ని తెలియజేసింది.

ఈ విషయాన్ని పత్రికావిలేఖరులకు తెలియజేస్తూ అట్లాంటిక్ కూటమి ప్రధాని కార్యదర్శి లార్డ్ ఇస్మే ఇలా అన్నాడు.

"సోవియటుకు ఇచ్చిన జవాబు విషయంలో కూటమి సభ్యులలో ఎవరికీ భేదాభిప్రాయాలు లేవు. కాని ఉపయోగించిన భాషపై కొందరికి అభ్యంతరం వుంది."

జపానులో వేలాది అరెస్టులు

టోకియో, ఏప్రిల్ 22

నౌకా పరిశ్రమ లంచాలకేసు సందర్భంలో వెయ్యి మందికిపైగా వర్తకులను, రాజకీయ నేతలను పోలీసులు అరెస్టు చేశారు.

ఈకేసు సందర్భంలోనే ప్రభుత్వంపై విశ్వాసరాహిత్య తీర్మానం పెట్టనున్నారు. అతివాద మితవాద సోషలిస్టు పార్టీలు రెండూ సంయుక్తంగా "విశ్వాసరాహిత్య" తీర్మానం ప్రవేశపెట్టబోతున్నాయట.

ప్రభుత్వ ధన సహాయాన్ని పొందడానికి నౌకా కంపెనీలు కొందరికి లంచాలు ఇచ్చాయట. ప్రభుత్వఅధికారులకు, సభ్యులకు "గైషా" యువతుల నృత్య వినోదాలను ఈ కంపెనీల యజమానులు ఏర్పరిచారని తెలుస్తోంది.

వచ్చే శనివారం ఈ విషయమై జపాను శాసనసభలో చర్చ జరుగుతుందని తెలుస్తోంది.

ఇండోచైనాలో భూస్వామ్యవ్యవస్థ

పునరుద్ధరించు అమెరికా ప్రయత్నించుతోందని "ప్రవదా" విమర్శ

లండన్, ఏప్రిల్ 22

ఇండోచైనా ప్రజలు దళాలుగా ఏ భూస్వామ్యవ్యవస్థతో పోరాడుతూ వచ్చారో దానినే పునరుద్ధరించడానికి ఆ మెరికా ప్రయత్నించుతున్నదని సోవియటు కమ్యూనిస్టుపార్టీ పత్రిక "ప్రవదా" నేడు తెలియజేసింది.

"ప్రవదా" ఇంకా ఇలా వ్రాసింది.

"ఇండోచైనాకు స్వతంత్రం కావాలనే వాంఛను బలపరచే వారిలోగా అమెరికన్లు నటిస్తున్నారు. కాని ఆ సామ్రాజ్యవాదులు అసలు ఉద్దేశ్యాలు ఆసియా ప్రజలకు తెలుసు. తమను మోసగించే ప్రయత్నాలను ఆసియా ప్రజలు సహించరు."

వాషింగ్టన్‌కు అలెన్ పయనం

ఇండియాకు సహాయ కార్యక్రమాలపై చర్చకట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

ఇండియాలో అమెరికా రాయబారి జార్జి అలెన్ కొద్దిరోజులలో వాషింగ్టన్ వెడుతున్నాడు. అక్కడ ఆయన రెండు వారాలుంటారు.

ఇండియాకు ఆర్థిక, సాంకేతిక సహాయానికి కొత్త కేటాయింపులను గూర్చి అమెరికన్ ప్రతినిధులసభ, సెనేట్ కమిటీలు చర్చిస్తున్నవని వాటిముందు హాజరవడానికి అలెన్ వెడుతున్నాడని అమెరికన్ సమాచార శాఖ ప్రకటన తెలుపుతోంది. గత కొద్ది సంవత్సరాలలో ఇండియాలో అమెరికా సాగించిన ఆర్థిక సాంకేతిక సహాయక కార్యక్రమాలను గురించి అలెన్ కాంగ్రెస్ సభ్యులతో చర్చలు జరుపుతాడని, కొత్త సంవత్సరానికి సిఫార్సులు చేస్తాడని కూడా ప్రకటించబడింది.

హిందూ దేవాదాయ ధర్మాదాయ చట్టం

రాష్ట్రపతి సమ్మతి

కర్నూలు, ఏప్రిల్ 22

హిందూ దేవాదాయ ధర్మాదాయ (ఆంధ్ర సవరణ) చట్టానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఈ చట్టంప్రకారం దేవస్థానాల ధర్మకర్తల బోర్డులను ప్రభుత్వం పునర్నిర్మించవచ్చు. ఏప్రిల్ 21వ చట్టం అమలులోకి వచ్చినట్లు గవర్నర్ ప్రకటించారు. ఆనాడే పాత ధర్మకర్తల బోర్డులు రద్దయినట్లు భావించబడుతుంది.

కొత్తగా పంచదార ఫ్యాక్టరీల స్థాపన

ప్రజాసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

దేశంలో వృథాగా పడివున్న 7 పంచదార ఫ్యాక్టరీ యంత్రాలను తరలించడంద్వారా, కొత్తగా ఒక ఫ్యాక్టరీకి యంత్రాలను దిగుమతి చేయడం ద్వారా కొత్తగా పంచదార ఫ్యాక్టరీల స్థాపనకు ప్రభుత్వం లైసెన్సు విచ్చిందని నేడు ప్రజాసభలో వ్యవసాయ మంత్రి డాక్టర్ దేశముఖ్ చెప్పారు.

అయితే ఈ ఫ్యాక్టరీలలో ఎన్ని ఈ సంవత్సరం పంచదార తయారు చేయగలవో చెప్పలేనన్నారు. పంజాబ్‌లో, బీహార్‌లో పంచదార చెరకు ఉత్పత్తిని అభివృద్ధి చేయడంద్వారా, కొత్తగా పంచదార ఫ్యాక్టరీలను స్థాపించడంద్వారా పంచదారఉత్పత్తిని సాధించదలచామన్నారు.

వర్తక నిషేధాలు తగవని హెరాల్డ్ విల్సన్ విజ్ఞప్తి

పారిస్, ఏప్రిల్ 22

ప్రాచ్యపశ్చిమదేశాల మధ్య వర్తకం పెంపొందాలని బ్రిటిషు వర్తకశాఖా మాజీ అధ్యక్షుడు హెరాల్డ్ విల్సన్ నేడు విజ్ఞప్తి చేశాడు. కమ్యూనిస్టు దేశాలకు యుద్ధావసర వస్తువులను ఎగుమతి చేయరాదనే నిషేధం వున్న "తమాషా"గా తయారైందని ఇది దన్నాడు.

యూరోపులోని 17 దేశాలనుండి వచ్చిన 280 మంది పార్లమెంటు సభ్యులను ఉద్దేశించినట్లు విల్సన్ ఇంకా ఇలా అన్నాడు.

"ముప్పు అనుమానాల నివృత్తికవడం మధ్యే సమస్యల ఎదురుగా వివాదాలలో విమర్శను గురించి శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రస్తావించి అలాంటిదేమీ లేదన్నారు. దానికి రుజువు ప్రభుత్వ విదేశాంగవిధానాన్ని హృదయపూర్వకంగా కమ్యూనిస్టుపార్టీ బలపరచడమేనన్నారు. అయితే సభ్యులు వాంఛించేవిధంగా తాము ఒక కూటమిలో చేరడంగాని, లేక ప్రోత్సాహపరచడంగాని ఉండదన్నారు.

రక్షణశాఖా ఉపమంత్రి సర్దార్ సూర్యాత్ సింగ్ మజితియా మాట్లాడుతూ మనదేశరక్షణ ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు.

అప్రోప్రియేషన్ బిల్లుపై చర్చ మధ్యే సమస్యల ఎదురుగా వివాదాలలో

చదువుడి !
ఆంధ్ర ప్రజలు - నిరసించుదలు
టికెట్ 205 కెల : 2-12-0

దుర్గావిలాస్
మిలటరీ భోజనహోటల్
గవర్నరుపేట సెంటర్
విజయవాడ-2

24—4—54
నగరంలో సినిమాలు!!

రేపు మహాల్
రామిడోబన్
న్యూటిసినీతో ప్రారంభం. 3 ఆటలు
కొరియాకు సంబంధించిన
MISSION OF PEACE
డాన్యు మెంటరీ చూపబడును

శ్రీఈశ్వరమహాల్
కృష్ణ జరాసంధ
జగ్గయ్య, లక్ష్మయ్య, రాజమ్మ
(సరికొత్త కాపీ) రెండు ఆటలు

శ్రీమారుతిసినిమా
రాజకప